www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 19 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 289 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి18( వెలుతురు):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ 2 లో..



## కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

- లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,మార్చి18( వెలుతురు):** కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ 2 లో..



## అసెంబ్లీ ప్రాంగణంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిరసన.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ ప్రాంగణంలో బైఠాయించి నిరసన తెలుపుతున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసన సభ్యులు పాయల్ శంకర్, రామారావు పటేల్, పాల్వాయి హరీష్, దన్ పాల్ సూర్యనారాయణ.



బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అరెస్ట్

అసెంబ్లీ ముట్టడికి వచ్చిన బీజేవైఎం కార్యకర్తలు

వారికి మద్దతు ప్రకటించేందుకు వచ్చిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డినీ అరెస్ట్ చేసిన పోలీసులు

మహేశ్వర్ రెడ్డి తో పాటు బీజేవైఎం కార్యకర్తల అరెస్ట్

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

ప్రభుత్వం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలం వేయడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి.

హైదరాబాద్ వెలుతురు మార్చి 18:

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి18( వెలుతురు):** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు 2 లో..

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

- అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



**హైదరాబాద్,మార్చి18( వెలుతురు):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై 2 లో..

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

- రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి18( వెలుతురు):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో 2 లో..

## కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

- ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు



**న్యూఢిల్లీ,మార్చి18( వెలుతురు):** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళు లర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవిస్తామన్నారు. 2 లో..

## ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

- రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి18( వెలుతురు):** ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 2 లో..

## ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు
- త్వరలో వాట్సాప్ ద్వారా టిటిడి సేవలు
- నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం
- విజిబుల్ గవర్నెన్స్.. ఇన్విజిబుల్ గవర్నమెంట్
- వాట్సాప్ గవర్నెన్స్‌పై చర్చలో మంత్రి లోకేశ్

**అమరావతి,మార్చి18( వెలుతురు):**

పాదయాత్రతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్నిపూర్తిగా అర్థం చేసుకున్నానని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పౌరసేవలను ఈ సేవగా మార్చి..ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని అన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే.. చేతులు కట్టుకుని



నిల్చున్న పరిస్థితి ప్రజలదని, అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని నిర్ణయించామని చెప్పారు. సులువుగా సర్టిఫికేట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్స్ తెచ్చామని, 200 పౌర సేవలు 2 లో..

## ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

- చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం
- మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్




**ముంబై,మార్చి18( వెలుతురు):** నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని 2 లో..

## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

- హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు - మాజీమంత్రి కేటీఆర్

2 లో..



**హైదరాబాద్,మార్చి18( వెలుతురు):** అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల

## అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్



- రుచి చూసిన స్పీకర్, సిఎం తదితరులు

**అమరావతి,మార్చి18( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాల్లను ఏర్పాటు చేశారు. 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

# కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు- చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టిం

బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

## ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్



వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-oదని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద కృష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

## కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు.జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

## డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ): భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని తెలియజేశారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని నారా లోకేష్ పేర్కొన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై శానసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించు కున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు.ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు. బటన్ నొక్కితే అన్ని సేవలు అందుబాటులో వచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ సేవలు కూడా అందదుబాటులోకి రావాలని సంకల్పించామని అన్నారు. ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు. ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చున్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చున్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ- పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు- మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చున్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటు-న్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు**

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యాధినేతకు జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుతం ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగాజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది. మతపరమైన పవిత్ర వ్యాఖ్యలు ఉన్న వస్త్రాన్ని తగులబెట్టారనే పుకార్లు రావడంతో, ముస్లింమూక దాడులకు పాల్పడింది. నిర్దిష్ట వర్గానికి చెందిన ఇళ్లను, వారి వాహనాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ముందస్తు కుట్రతో చేసిన దాడులుగా అభివర్ణించారు.

# బీసీలకు 42శాతం తో చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘాలు, గౌడ సంఘాల సమన్వయ కమిటీ



**హైదరాబాద్ వెలుతురు మర్చి 18:**



కేంద్రానికి బీసీ బిల్లు చట్టబద్ధత కోసం తీర్మానం చేసి పంపించి ఊరుకోమని కేంద్రం పార్లమెంటు లో సభ్యులు పెట్టి దేశవ్యాప్తంగా జనగణలో కులగలనా చేసేంతవరకు రాహుల్ గాంధీ నినాదం అని ఆయన ఆశయాన్ని ఇక్కడ తెలంగాణలో కులగణలో చేపట్టి 42 శాతం స్థానిక సంస్థలతో పాటు ఉద్యోగ ఉపాధిలలో కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. తెలంగాణలో లక్షలాది మందితో రాహుల్ గాంధీకి కృతజ్ఞతా సభ ఏర్పాటు చేయాలని అన్ని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. పదేళ్లలో చేయలేని పనిని మా ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ఉన్న క్రమంలో సర్వే జరిపించటం.. 42 శాతం బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.. ఢిల్లీలో జంతర్ మంతర్ లో వేలాది మందితో ధర్నా చేయాలని పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ నుండి రాహుల్ గాంధీ కూడా బడుగు బలహీనవర్గాల పక్షానా నిలుస్తామని వారు హామీ ఇచ్చారు.. బీసీల కోసం..దళిత బహుజన కోసం కాంగ్రెస్ పార్టీ ఏ సంక్షేమానికైనా వెనుకాడదని అన్నారు. సీనియర్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ , వర్కింగ్ చైర్మన్ ఎలికట్టి విజయకుమార్ గౌడ్, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కొండ సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆది శ్రీనివాసరావు బీసీ ఎమ్మెల్యేలు వివిధ బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. , బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనల వెల్లువ



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**
బీసీ రిజర్వేషన్ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నాయకులు, గోపా రాష్ట్ర జాయిట్ సెక్రటరీ కోలా రమేష్ గౌడ్

గల్లీలో ఘట్టం ముగిసింది

# ఢిల్లీలో ఘట్టం ఉంది

## - మంత్రి పొన్నం

- మన గొంతు ఒక్కటిగా ఉండి ప్రభుత్వంకి మద్దతు ఉండాలి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**
రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో బలహీన వర్గాల నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను బీసీ సంఘం నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలియజేశారు, అలాగే శాసన సభ లో తీర్మానం చేసిన ప్రభుత్వం బిల్ పాస్ చేసింది, అలాగే ఢిల్లీలో పార్లమెంట్ లో తీర్మానం కూడా చేసి ఆమోదం పొందే వరకు పోరాడుతామని మంత్రి ప్రభాకర్ తెలిపారు, ఈ పోరాటంలో అన్ని పార్టీలు సహకరించాలని కోరారు,

# బిజెవైఎం నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూన్నాం

- **భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ అసెంబ్లీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన బిజెవైఎం నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సింది పోయి, భావితరాలకు ఉపయోగపడాల్సిన యూనివర్సిటీ భూములను తెగనమ్మి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు నమ్మకద్రోహం చేస్తోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనల ప్రకారం 2300 ఎకరాలను యూనివర్సిటీకి కేటాయించడం జరిగింది. ఇప్పుడు ఆ భూములను రూ. 10 వేల కోట్ల కోసం అమ్మకానికి పెట్టడం భావితరాల విద్యా హక్కును దారుణంగా కాలరాయడమే.

దేశంలోనే నాలుగవ స్థానంలో ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU)ని Lungs of Hyderabad అని పిలుస్తారు. విశ్వవిద్యాలయంలో మష్రూమ్ రాక్, పికాక్ లేక్ ప్రకృతి సంపదగా ఉన్నాయి. యూనివర్సిటీ పరిసరాల్లో వందల రకాల పక్షులు నివసిస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి సంపద ఉన్న విశ్వవిద్యాలయంలోని భూములను అమ్మేయడం విధ్వంసపు చర్య. ఇలాంటి భూములను రక్షించాల్సింది పోయి, కేవలం తాత్కాలిక లాభాల కోసం అమ్ముకోవడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి చదువురాని రాజకీయ నాయకుడు. అటువంటి నాయకుడి చేతిలో తెలంగాణ తల్లడిల్లిపోతోంది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన రేవంత్ ప్రభుత్వం, వారి భూములను అమ్మేయడం సబబుకాదు.

ఉద్యమాల పురిటిగడ్డగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీలో విధించిన ఆంక్షలు అప్రజాస్వామిక చర్య. రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా విద్యార్థిలోకం ఆగ్రహావేశాలకు గురకావొద్దని రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనూ ఇందిరాపార్క్ ను ఎత్తివేసే అణిచివేత చర్యలు జరిగాయి. అప్పుడు విద్యార్థి లోకం భగ్గుమన్నది. ఇప్పుడు అదే పరిస్థితి రేవంత్ రెడ్డి పాలనలో జరుగుతోంది. ప్రశ్నించే విద్యార్థులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంలో ఎంతవరకు న్యాయం?

**కాంగ్రెస్ 7వ గ్యారంటీ మోసపూరితమైనది :**

సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య లాంటి కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి "స్వేచ్ఛ-ప్రజాస్వామ్య తెలంగాణ, ప్రజాపాలన" అంటూ 7వ గ్యారంటీగా మభ్యపెట్టి, పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన చేస్తున్నాడు. ఇది ప్రజాస్వామ్యానికి అతి పెద్ద ముప్పు.

**బిజెపి డిమాండ్లు:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెంటనే రద్దు చేయాలి.
విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ఉస్మానియా యూనివర్సిటీలో విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి.
జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి. మీడియా స్వేచ్ఛను హరించే చర్యలను ఆపాలి.

# శాసనసభలో వైటీడీ బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ప్రసంగించిన మంత్రి కొండా సురేఖ

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 18:**
గతంలో యాదగిరిగుట్టపై భక్తులకు కనీస వసతులు ఉండేవి కావు. తాగునీరు, టాయిలెట్స్, డార్మెంటరీ వంటి వసతులు ఉండేవి కావు. దీని వల్ల భక్తులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొనేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోట్లాది రుపాయాలతో అక్కడ వసతులు ఏర్పాటు చేశాము. ప్రస్తుతం ఏటా రూ. 200 కోట్ల పైచిలుకు ఆదాయం సమకూరుతోంది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం యాదగిరిగుట్టలో టీటీడీ స్థాయిలో పాలకమండలి ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో చట్ట సవరణకై ఈ బిల్లును ప్రవేశపెట్టాము. ఈ బిల్లు ఆమోదం పొందిన అనంతరం ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది వైటీడీ ట్రస్టు బోర్డుగా పరగణించబడుతుంది. ఏటా వంద కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న సంస్థలకు మెరుగైన వనరులను అందించి సమసర్థవంతంగా కార్యకలాపాలను నిర్ధారించడమే ఈ బిల్లు ఉద్దేశం. చైర్మన్ నేతృత్వంలో వివిధ అనుభవజ్ఞులైన, అంకితభావం కలిగిన ట్రస్టీలను నియమించే అవకాశాన్ని కూడా ఈ బిల్లు ప్రభుత్వానికి వీలుకల్పిస్తుంది. రోజూ 50 వేల మంది ఆలయాన్ని సందర్శిస్తుంటారు. యాదగిరిగుట్ట ఆలయానికి 1241 ఎకరాల భూమి ఉంది. బిల్లు తరువాత ఆ ప్రాంతం అంతా కూడా టెంపుల్ సిటీగా మారబోతుంది. అటానమస్ పవర్ కలిగి ఉంటుంది. ఈ 1241 ఎకారల్లో 6 గ్రామాలు, 3 మున్సిపాలిటీలు, 3 గ్రామ పంచాయతీలు ఇందులో విలీనం కాబోతున్నాయి. ప్రభుత్వం అధికారిక ప్రకటన తరువాత సదరు దేవాలయం పట్టణ ప్రాంతాన్ని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం - 218, సెక్షన్ 5 కింద టౌన్‌షిప్‌గా ప్రకటిస్తాము. దీన్ని టీటీడీ మాదిరిగానే వైటీడీగా పరిగణించడం జరుగుతుంది. వైటీడీ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు తెలంగాణ చారిటబుల్ మరియు హిందుమత సంస్థలు మరియు ఎండోమెంట్ చట్టం - 1987 ప్రకారం అవసరమైన సవరణలతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని ఈ బిల్లులో ప్రతిపాదించడం జరిగింది.






# సంపాదకీయం..

## సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు,వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యయసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

# ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ


- ఆత్మపరిశీలనచేసుకోని మాయావతి
- బిజెపిలో బిసిలకు పెరుగుతున్న ఆదరణ




**న్యూఢిల్లీ,మార్చి18( వెలుతురు):**
ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారి పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరినామాలు పాఠం నేర్పాయి.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

- అప్పడే ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి



**నిజామాబాద్,మార్చి18( వెలుతురు):**
ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజలులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు.రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కు వైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు సిద్ధమవుతుండడంతో కూలర్‌ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. చెరకు, లస్సీ, మజ్జిగ, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్స్ లాంటి పలు రకాల పానీయాల జ్యూస్ సెంటర్లలో లభిస్తున్నాయి.

# ధరలతో సామాన్యుల కుదేలు



**విజయవాడ,మార్చి18( వెలుతురు):**
ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతున్నారు. బియయం మొదలు పప్పులు ఉప్పుల ధరలు అందనంతగా పెరిగి పోతున్నాయి. కూరగాయల ధరలు మండుతున్నాయి.




# అమెరికా ఫస్ట్ అంటే..అమెరికా మాత్రమే కాదు

## యూఎస్ ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బర్డ్

**న్యూఢిల్లీ,మార్చి18( వెలుతురు):**
అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్–అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టు–బడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

( ఆధ్యాత్మిక చింతన )

# ప్రేమ మధురమైన అనుభూతి !



**తిరుమల,మార్చి18( వెలుతురు):**
భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ది కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయ్యైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు.

## యాదగిరి గుట్ట టెంపుల్ పై శాసన మండలిలో చర్చ

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 18:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట అభివృద్ధిచేశామనిచెప్తున్నారు.. మా జిల్లా దేవాలయాల పై ప్రకటనలు చేశారు కానీ ఎక్కడా అభివృద్ధి జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, ప్రజలకు తప్పుడు సమాచారం పోవద్దు అని ఆయన సూచించారు, మీరువేములవాడ, కొండగట్టు, బాసర , భద్రాచలం ఆలయాల పై ప్రకటనలు వచ్చాయి కానీ నిధులు రాలేదని మంత్రి అన్నారు,ముఖ్యమంత్రి తో కలిసి ఇటీవల 8 మంది మంత్రులం వేములవాడలోపర్యటించాం.వేములవాడ అభివృద్ధికి నిత్యాన్నదాన సత్రం తో సహా అనేక కార్యక్రమాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు, కొండగట్టు గిరి ప్రదిక్షణలకు ఏర్పాట్లు చేశామన్నారు,ధర్మపురిలో అనేక యాగాలు చేశారు ఢిల్లీ నుండి బీజేపీ నాయకులు వచ్చారు..ప్రసాద్ స్కీమ్ కింద ఏం జరగలేదు,కాళేశ్వరం ఆలయం అభివృద్ధి జరగలేదని చెప్పారు,ఎమ్మెల్సీ తాతాజీ భద్రాచలం అభివృద్ధి పై చాలాసార్లు అడిగారు అది చేయలేదన్నారు, ప్రకటనలు చేశారు తప్ప రూపాయి విడుదల చేయలేదని మంత్రి తెలిపారు,

## మూసీ ప్రక్షాళన పై మండలిలో చర్చ

- **సుదీర్ఘంగా మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**



మంగళవారం శాసన మండలిలో "మూసీ ప్రక్షాళన"పై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "మూసీ ప్రక్షాళన" జరగకుండా ఎంతో మంది ఎన్నో రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఈ విషయంలో ప్రభుత్వం వెనకడుగేయదన్నారు, మూసీ ప్రక్షాళనకు అన్ని పార్టీలు సహకరించాలి. డీపీఆర్ రూపకల్పనలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామనీ మంత్రి తెలిపారు,మూసీ ప్రక్షాళన పేరిట బీఆర్ఎస్ పార్టీ హడావుడి చేసింది. కానీ.చేసిందేం లేదనీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు,చిన్న చిన్న తప్పులను భూతద్దంలో చూపించడం సరి కాదు. ప్రతి దానిని రాజకీయం చేయొద్దు. ఇది మన బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీస్తుందని గుర్తించాలన్నారు,హైదరాబాద్ నగర వాసులకు అత్యుత్తమ జీవన ప్రమాణాలను కల్పించాలన్నదే మా సంకల్పం. స్వచ్ఛమైన గాలి, నీటిని అందించేందుకే మా ఈ ప్రయత్నం. మూసీ పునర్జీవనమే మా లక్ష్యమని మంత్రి చెప్పారు,"మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్"ద్వారా మూసీ ప్రక్షాళనను దశల వారీగా చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళన పనుల్లో ఎలాంటి జాప్యం లేదు. డీపీఆర్ సిద్ధం అవుతోంది. మొదటి దశలో బాపుఘాట్ దగ్గర "గాంధీ సరోవర్ ప్రాజెక్ట్" పేరిట పనులు చేపడతాం. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రెడీ అవుతుంది. మూసీ ప్రక్షాళనను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపడతాం. కన్సల్టెన్సీ నుంచి నివేదిక అందిన తర్వాత రెండో దశ, మూడో దశ పనులపై నిపుణులను భాగస్వామ్యం చేసి నిర్ణయం తీసుకుంటాం. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసించే పేదలకు ఇబ్బంది కలగకుండా వారిని ఒప్పించి... అపోహాలను తొలగించి... వారికి ప్రత్యామ్నాయం చూపించే మూసీ ప్రక్షాళన చేపడతాం. నమో గంగే, సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల మాదిరిగానే మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. కానీ... ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గోదావరి నది నుంచి 2.5 టీఎంసీ నీటిని మూసీ కి తరలించేందుకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. కానీ... కేంద్రం స్పందించడం లేదు. నిధుల కేటాయింపులో బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపిస్తుంది. తెలంగాణ కూడా ఈ దేశంలోనే భాగమని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు,తెలంగాణ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు చొరవ చూపి... ఈ ప్రాజెక్ట్ కు కేంద్రం నిధులు కేటాయించేలా చొరవచూపాలనికోరుతున్నామన్నారు, మూసీ ప్రక్షాళన లో ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్ రూం ఇస్తాం. ఇప్పటికే 309 మంది కి ఇచ్చాం. ప్రతిపక్షాలు వస్తే ఎక్కడ... ఎవరెవరికి ఇచ్చామో చూపిస్తామన్నారు,మూసీ ప్రక్షాళన లో ఉపాధి కోల్పోయే వారికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుంది.చట్ట ప్రకారం నష్ట పరిహారం అందజేస్తాం. ఎవరికీ అన్యాయం జరగదనీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు,

## శంకర్ పల్లి గర్వించదగ్గ నాయకుడు కాశెట్టి మోహన్



**శంకర్‌పల్లి వెలుతురు మార్చి 18**

రాజకీయ ప్రస్థానంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది. ప్రజా సేవకు అంకితమై, నిరంతరం రైతుల అభివృద్ధికి కృషి చేసే కాశెట్టి మోహన్ తాజాగా శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కాశెట్టి మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాశెట్టి మోహన్ మాట్లాడుతూ, "రైతుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యము. మార్కెట్‌లో సదుపాయాలు మెరుగుపరిచేందుకు నేను ఎప్పుడూ ముందుంటాను" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కాసెట్టి మోహన్‌కు అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా మోహన్ తనదైన శైలిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

## శంకర్ పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 18**



మంగళవారం నాడు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య శంకర్ పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా నియామకమైన చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని, బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ ఆర్ ఉత్తరా భాగానికి 7,100 కోట్ల టెండర్ల కు పిలుపు

- **శాసన మండలి లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి వెంకట్ రెడ్డి సమాధానాలు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**



రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పై శాసన మండలిలో ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి , మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ లు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇచ్చారు, రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నార్త్ పార్ట్ కి 2016లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు,2017లో కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందనీ అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరించడం వల్ల రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు వెనుకబడిపోయిందని మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు,మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్ ఆర్ ఆర్ ను పట్టాలెక్కించాం. ఇప్పటికే రీజినల్ రింగ్ఉత్తరా భాగానికి సంబంధించి 7,100 కోట్ల రూపాయలతో టెండర్లు పిలవడం జరిగిందని మంత్రి తెలిపారు,దక్షిణ భాగానికి సంబంధించి నితిన్ గడ్కరి తో సమావేశమై రిక్వెస్ట్ చేయడం జరిగింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దక్షిణ భాగానికి సంబంధించి డిపిఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. ఇప్పటికే డిపిఆర్ తయారు చేసేందుకు ఏజెన్సీని ఎంపిక చేయడం జరిగిందని మంత్రి వెంకట్ రెడ్డి చెప్పారు,ఔటర్ రింగ్ రోడ్డుపై ఇప్పటికే ఒక లక్ష కార్ యూనిట్ గా ఉంది. రాబోయే రోజుల్లో మరింత ట్రాఫిక్ పెరిగి జాతీయ రహదారుల పైన ట్రాఫిక్ అంతా నగరంలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు,వచ్చే మూడు నెలల్లో దక్షిణ భాగానికి సంబంధించి డిపిఆర్ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కేంద్ర మంత్రి గడ్కరి కి తెలియజేయడం జరిగింది. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇప్పటికీ ఏడుసార్లు నితిన్ గడ్కరీ ని కలవడం జరిగిందన్నారు,రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరాభాగానికి సంబంధించి క్యాబినెట్ అప్రూవల్ ఇప్పించి పనులు ప్రారంభించేలా చూస్తానని నితిన్ గడ్కర్ హామీ ఇచ్చారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు,క్యాబినెట్ అప్రూవల్ పూర్తికాగానే పిలిచిన టెండర్లు ఓపెన్ చేసి నిర్మాణ సంస్థలు ఎంపిక చేస్తామని చెప్పడం జరిగింది. మేం దూరదృష్టితో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు ఇవాళ హైదరాబాద్ ను విశ్వ నగరంగా ప్రపంచం ముందు నిలబెట్టిందన్నారు, ఓ ఆర్ ఆర్ వల్ల ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, పివిఆర్ ఎక్స్ప్రెస్ హైవే వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు అభివృద్ధి చెందాయని చెప్పారు,మేము ఓ ఆర్ ఆర్ నిర్మించి హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తే.. 300 నుంచి 400 కోట్ల ఆదాయం సంపాదించే ఓ ఆర్ ఆర్ ను గత ప్రభుత్వ పెద్దలు 30 సంవత్సరాలకు అమ్ముకున్నారని గుర్తు చేశారు, గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ మేము తెలంగాణ అభివృద్ధి చేయడాన్ని ప్రతిపక్షం స్వాగతించాల్సింది పోయి రాజకీయాలు చేయడం బాధాకరమాని మంత్రి అన్నారు, స్వర్గీయ జైపాల్ రెడ్డి గతంలో ఎంతో దూరదృష్టతో హైదరాబాద్ మెట్రో రైలు మంజూరు చేయించారు. పార్టీలకతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు,వచ్చే మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో హైదరాబాదు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తాం.60 శాతం తెలంగాణను కవర్ చేసే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుంది.గత ప్రభుత్వం లాగా మేము రోడ్లను అమ్మడం లేదు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం రోడ్ల నిర్మిస్తున్నాం.వాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కూలిపోయి కూళేశ్వరం అయింది.అలాంటి వారే ఇవాళ మూసి ప్రక్షాళన ప్రాజెక్టుకు అడ్డుపడటం బాధాకరం.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును మంజూరు చేయించింది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనే విషయం చైర్మన్ తో సహా సభలో ఉన్న సభ్యులందరికీ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు,

# అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సుదీర్ఘ ప్రసంగం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**



దళితుల దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేరుస్తున్న మా నాయకుడు, విజినరీ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,కేబినెట్ సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఇతర సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలను రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు, సామాజిక న్యాయ సాధికారతకు బాటలు వేస్తున్న నిబద్దత గల నాయకుడు, దార్శనికుడు మా ముఖ్యమంత్రి అని తెలిపారు, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలే ఆయన దార్శనికతకు తార్కాణం.ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటి కాదు, స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే ఈ డిమాండ్మొదలైంది. వర్గీకరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జరిగాయి. ఎంతో మంది త్యాగాలు చేశారు.వారందరికీ ఈ సందర్భంగా మాదిగ సమాజం తరపున నా కృతజ్ఞతలు, అమరవీరులకు జోహార్లు అమరుల ఆశయాలను, దశాబ్దాల మాదిగల ఆకాంక్షను ఈరోజు గౌరవ సీఎం రేవంత్‌రెడ్డి గారు నెరవేరుస్తున్నారు.వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 6 నెలల్లోనే వర్గీకరణ చట్టం చేసుకుంటున్నాం. ఇది కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్, రేవంత్‌రెడ్డి కమిట్‌మెంట్.2025 ఫిబ్రవరి 4వ తేదీ(సోషల్ జస్టిస్ డే), మార్చి 18వ తేదీలు చరిత్రలో నిలిచిపోతాయి.ఛగతంలో ఓసారి వర్గీకరణ చేసినా, కోర్టు తీర్పులతో అది నిలిచిపోయింది. నాటి వర్గీకరణకు, నేటి వర్గీకరణకు పెద్దగా తేడా లేదు.కేవలం 1.78 లక్షల జనాభా ఉన్న 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయి. మొత్తం మాదిగల్లో ఈ 26 కులాల జనాభా 3.43 శాతమే కావడం గమనార్హం. మిగిలిన 33 కులాలూ, పాత గ్రూపుల ప్రకారమే కొనసాగుతున్నాయి.ప్రపంచంలో అనేక దేశాల్లో వర్ణ వివక్ష, బానిసత్వం ఉంటే, మన దేశంలో అత్యంత నీచమైన అంటరానితనం ప్రజలను పీడించింది.19వ శతాబ్దం వరకూ అంటరానితనం బహిరంగంగానే కొనసాగింది.ఈ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, ఆత్మగౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు ఫూలె, మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు ఎందరో పోరాటాలు చేశారు.తత్ఫలితంగా ఉపశమన చర్యలు, సంఘ సంస్కరణలు ప్రారంభమయ్యాయి.1931లోనే తొలిసారి కుల గణన చేశారు. 1936లో షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించారు. మహనీయుడు అంబేద్కర్ పోరాట ఫలితంగా దళితులకు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారు.విద్యతోనే సమాజ పురోగతి, అభివృద్ధి అని నమ్మిన వ్యక్తి అంబేద్కర్, అందుకే విద్యావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఆర్థిక స్వావలంభన కోసం ఉద్యోగాలు, పాలనలో భాగస్వామ్యం కోసం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించారు.కానీ, ఆ రిజర్వేషన్ల ఫలాలు షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికీ వారి వారి జనాభా ప్రాతిపదికన పంపిణీ కాలేదు అధ్యక్షా.ఇదే దళిత సమాజంలో ఆందోళనకు, అసంతృప్తికి కారణమైంది. స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే, 1965లోనే ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు బీఎన్ లోకూర్ కమిటీని అప్పటి ప్రభుత్వం నియమించింది.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అవసరాన్ని నాడే ఆ కమిటీ గుర్తించింది. మా వాటా మాకు, మా హక్కులు మాకు కావాలని ప్రజలు ఆందోళన చేయడంతో 1975లోనే పంజాబ్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసింది.1990వ దశకం నాటికి ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఉదృతమైంది.ఫలితంగా నాటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు నేతృత్వంలో 1996లో కమిషన్‌ను ఏర్పాటు చేసింది.వెనుకబాటుతనం, జనాభా, చారిత్రక నేపథ్యం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను 4 గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది. కమిషన్ సూచనల మేరకు 2000వ సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాలను A, B, C, D గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేశారు.అత్యంత వెనుకబడిన రెల్లి, దాని ఉపకులాలను గ్రూప్ %ూ%లో చేర్చి, వారికి కమిషన్ సూచనల ప్రకారం అదనపు ప్రయోజనం కల్పించారు. వారి జనాభా ప్రకారం 0.25 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉండగా, 1 శాతం రిజర్వేషన్ కల్పించారు. దీన్నే ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ అన్నారు. కోర్టు కేసులు, సుప్రీంకోర్టు తీర్పుతో 2004 నుంచి వర్గీకరణ ఆగిపోయింది.2006లో దవిందర్ సింగ్ వర్సెస్ పంజాబ్, కేసుతో పంజాబ్‌లోనూ వర్గీకరణ ఆగిపోయింది.నాటి నుంచి గతేడాది వరకూ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. 2023 డిసెంబర్‌లో ప్రజలందరి దీవెనతో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఆ వెంటనే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ కేసులో, వర్గీకరణకు అనుకూలంగా వాదించేందుకు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్‌ను నియమించాం.సుదీర్ఘ విచారణ, వాదోపవాదనల అనంతరం గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తుది తీర్పును ప్రకటించింది.రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చునని పేర్కొంది.వర్గీకరణకు ఎంపిరికల్ డేటాను ప్రమాణికంగా తీసుకోవాలని చెప్పింది,"వర్గీకరణ లేకుండా, షెడ్యూల్డ్ కులాలలోని అత్యంత అణగారిన వర్గాలు రిజర్వేషన్లలో వారి చట్టబద్ధమైన వాటాను పొందలేరు" అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది."రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాలను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడానికి, చట్టాలను రూపొందించడానికి ఆర్టికల్ 341 అడ్డురాదు."అని స్పష్టం చేసింది.రాజకీయ కారణాలతో కాకుండా, అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని సూచించింది,ఇందుకోసం అక్షరాస్యత, వృత్తి, జనాభా, ఉద్యోగవకాశాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రమాణికంగా తీసుకోవాలని ఆదేశించింది. దీన్నే సుప్రీంకోర్టు ఎంపిరికల్ డేటాగా వర్ణించింది.ఎంపిరికల్ డేటా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిగారు ప్రకటన చేశారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటన చేశారు.ఇచ్చిన మాటను నిలుపుకునే లక్షణం మా నాయకుడిది.సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించి, వర్గీకరణను అమలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు.సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించిన సబ్ కమిటీ, దీనిపై మరింత అధ్యయనం అవసరం అని భావించింది.హైకోర్టు రిటైర్డ్ జడ్జితో వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి, అధ్యయనం చేయించాలని సూచించింది.రిటైర్డ్ జడ్జి, జస్టిస్ షమీమ్ అక్తర్ చైర్మన్‌గా వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది.రాష్ట్రంలోని పాత పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను కమిషన్ తెలుసుకున్నది.ప్రజల నుండి మొత్తం 8 వేలకుపైగా విజ్ఞాపనలను కమిషన్ స్వీకరించింది. ఎస్సీల జనాభా, అక్షరాస్యత, ఉపాధి,విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక స్థితిగతులు మరియు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది.82 రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి, 199 పేజీల నివేదికను ఫిబ్రవరి 3, 2025 న ప్రభుత్వానికి సమర్పించిందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు,

# తెలంగాణ పోలీస్ శాఖకు మాయనిమచ్చ పెబ్బేరు ఎస్సై

- **పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి**
- **బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**



నేరస్థులకు అండగా ఉంటూ, అరచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలంగాణ పోలీస్ శాఖకు మాయని మచ్చ అని, అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఖాకీ డ్రస్ వేసుకొని క్రిమినల్ పనులు చేస్తున్నాడని, ఆయన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని, దొంగల ముఠాను ఏర్పాటు చేసుకొని దొంగతనాలు చేయించి అందులో వాటాలు తీసుకుంటున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయన్నారు. ఓ చోరీ కేసులో రికవరీ చేసిన బంగారాన్ని కోర్టులో డిపాజిట్ చేయకుండా బాధితులకు ఫోన్ పే ద్వారా డబ్బులు వేసిండని, కోర్టులో అన్నీ డిపాజిట్ చేయము.. కొన్నే చేస్తాము అని బాధితులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నాడని, దీనికి సంబంధించి కాల్ రికార్డింగ్స్ కూడా ఉన్నాయన్నారు. అదేవిధంగా నిందితుల నుంచి బాధితుల నుంచి ఇలా రెండు వైపుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనల దృష్ట్యా తెలంగాణ డీజీపీ గారికి పెబ్బేరు ఎస్సై అరాచకాలు, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ నెల 12 న ఫిర్యాదు చేశామన్నారు. అయితే 13వ తేదీన పెబ్బేరులో ప్రజా సమస్యల కోసం మార్నింగ్ వార్నింగ్ నిర్వహించిన సమయంలో కొందరు ప్లాట్లు కొన్న బీసీ బాధితులు నా దగ్గరికి వచ్చారని, సర్వే నం. 455, 456 లలో ప్రస్తుతం భూమే లేని కొందరు వ్యక్తులు ప్లాట్లు కొన్న బాధితులను ఇబ్బందులకు గురి చేసి వారి ప్లాట్ల రాళ్లను తొలగించారని, ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని తమకు చెప్పగా, అక్కడికి వెళ్లి చూశామని,. దాన్ని ఆసరాగా తీసుకొని అక్రమార్కులతో పెబ్బేరు ఎస్సై కుమ్మక్కై బాధితుల మీద, నామీద, నా అనుచరుల మీద మొత్తం 11 మంది మీద ఎఫ్ ఐ ఆర్ పెట్టి క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు. సివిల్ మ్యాటర్లో ఎస్సై ఎలా కలుగజేసుకుంటారని, డాక్యుమెంట్లు ట్యాంపరింగ్ చేశారని ఎస్సై అంటున్నారు కానీ ట్యాంపరింగ్ చేసింది మీరు చూశారా? .. ఎలా అంటారు ట్యాంపరింగ్ చేశారని.. ఏది నిజమో రెవెన్యూ అధికారులు తేల్చాలి కానీ డిసైడ్ చేయడానికి నువ్వెవరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొద్దున ఫిర్యాదు ఇస్తే సాయంత్రం ఎఫ్ ఐ ఆర్ చేసిన ఎస్సై పెబ్బేరు మార్కెట్ యార్డులో గోదాంలు కాలిపోయి సంవత్సరమైనా దొంగలను పట్టుకోని మీరు ఈ కేసులో ఎందుకు అంత అత్యుత్సాహం చూపిస్తున్నారని ప్రశ్నించారు. చోరీలు చేస్తే అందులో వాటాలు తీసుకుంటావు.. దొంగతనాలు చేపిస్తవు.. లిక్కర్ చోరీలు చేసిస్తావు.. ఏంటని అడిగితే ఉన్నతాధికారులకు ముడుపులు ఇవ్వాలని చెబుతుంటాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. డీజీపీ గారికి ఫిర్యాదు చేసి వారమైనా కాని ఇప్పటి వరకు పెబ్బేరు ఎస్సైపై చర్యలు లేవని, ఆయనపై ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారని. ఆయనను వెనకేసుకొస్తున్నది ఎవరు? అని ప్రశ్నించారు. ఎవరైనా అధికారుల మీద, చిరు ఉద్యోగుల మీద చిన్న ఆరోపణలు వస్తే చాలు సస్పెండ్ చేసే ఉన్నతాధికారులు ఈయనను ఎందుకు ఉపేక్షిస్తున్నారని, డీజీపీ కలుగజేసుకొని వెంటనే ఆయనను సస్పెండ్ చేసి, అదేవిధంగా ఆయన ఏర్పరుచుకున్న దొంగల ముఠా చరిత్రను కూడా బయటికి తీయాలని కోరారు. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి గతంలో గద్వాలలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా సంచనలం సృష్టించిన ఓ కేసులో సస్పెండ్ అయ్యాడని, ఇప్పుడు కూడా మళ్లీ అదే పనులు చేస్తున్నాడన్నారు. మేము అన్ని సమస్యలపైన ఫిర్యాదు చేస్తం...అక్రమంగా, ఎవరు ప్రశ్నిస్తే వాళ్లపైన కేసులు పెడతవా నువ్వు.. ఏమనకుంటున్నవు నవ్వు.. ఎస్సైని కదా ఏమి చేసినా నడుస్తది అనుకుంటున్నవా.. బిడ్డా గుర్తుంచుకో నువ్వు తెలంగాణలోనే డ్యూటీ చేయాల్సింది.. నువ్వు ఎక్కడ పోయినా అక్కడ వచ్చి నీ అరాచకాలను బయటపపెడతా.. గుర్తుంచుకో అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, బాధితులు ఎల్లయ్య, శ్రీశైలం యాదవ్, రాజ గౌడ్, విష్ణు వర్ధన్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడి వచ్చాం
- రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వచ్చిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

**హనుమకొండ వెలుతురు మార్చి 18:**

దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటి పారుదల,ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా



నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ



అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు.
అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 కింద పంప్ హౌస్ పనుల పురోగతిపై సమీక్ష, పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. వాస్తవానికి పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రారంభ కార్యక్రమం బుధవారం జరగాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం, కేబినేట్ సమావేశాలు బుధవారం ఉండటంతో పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఎంత రాత్రి అయినా మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి ప్రయాణమౌతా మన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఇటీవల కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ని కలిసినట్లు చెప్పారు. దేవాదుల లాంటి ప్రాజెక్టులకు బ్యాలెన్స్ ఫండ్ ను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సరైన విధంగా డాక్యుమెంటేషన్ అసంపూర్తిగా ఉందన్నారు. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి బ్యాలెన్స్ ఫండ్ను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దోహదపడుతుంద న్నారు. దేవాదుల ఆయకట్టు కింద వివిధ కారణాల చేత సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్న సమాచారం తమకు అందడంతో ఇక్కడికి ఇంత తొందరగా రావాల్సి వచ్చింది అన్నారు. పంటల సాగులో రైతులను తప్పనిసరిగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఇక్కడి పంప్ హౌస్ ఆన్ చేయడం ద్వారా నీటిని అందించేందుకు వచ్చామన్నారు. అందుకే ఇక్కడికి వచ్చి అధికారులతో సమీక్ష నిర్వహించి స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈరోజు వచ్చామన్నారు. సాగునీటిపారుదల, సంబంధిత కంపెనీ అధికారులను సమన్వయం చేసి ఎంత రాత్రి అయినా స్విచ్ ఆన్ అయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి వెళ్తామన్నారు. ఇక్కడి పంపు హౌస్ లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఇబ్బందులు ఉన్నాయో ప్రత్యక్షంగా సమీక్షించేందుకు వచ్చినట్లు చెప్పారు. పరోక్షంగా చలి వాగు నీరు వదిలేయడానికి, పరకాల భూపాల్ పల్లి కి వదిలేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ పంపును ఆన్ చేయడంలో సమస్య ఎదురయిందన్నారు. ఈ పంపును ఆన్ చేయడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ పంప్ హౌస్ ద్వారా ప్రత్యక్షంగా స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి జనగామ, పరోక్షంగా పరకాల భూపాల్ పల్లి, కొంత వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం అందరికీ తెలుసునని అన్నారు. దేవాదుల ఫేజ్ 1,2,3ని పూర్తిగా సమీక్షించి హైదరాబాద్ నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన నిధులను కేటాయించి అన్ని ఫేజ్ లను పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తో చర్చించబోతున్నట్లు తెలిపారు.
రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాదులకు ప్రాజెక్టును దివంగత రాజశేఖరరెడ్డి 2004లో చుట్టారని అన్నారు. చుట్టారని. జల యజ్ఞంలో భాగంగా ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి నీటితో ఈ ప్రాంతాన్ని సశేషంలను చేసేందుకు వాదుల ఆనాటి ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ఫేజ్ 1 లో లక్షా నాలుగు వేల ఎకరాలు, ఫేస్ టూ 1,50,000 ఎకరాలు, పేజ్ 3లో మూడు లక్షల 50 వేల ఎకరాలు లక్ష్యంగా శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఫేజ్1 పూర్తయింది అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ముఖ్యమంత్రులుగా ఉన్న అయంలో ఫేజ్ 2 పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. విభజన తర్వాత దేవాదులు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యమైందన్నారు. ఏఐబీపీలో చేర్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించుకున్నామని అన్నారు. మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలోనే పేజ్ 3 పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే పెట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లా తో పాటు సూర్యాపేట, సిద్దిపేటలను ఆయకట్టు ద్వారా కొద్ది వాటి నిధులతో అద్భుతమైన ఈ కార్యక్రమం పూర్తి చేయవచ్చనే ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారని చెప్పారు. అనుకున్న ఆయకట్టు కంటే రైతులు ఎక్కువగా సాగు చేయడం వలన రెండో పంట సాగుకు రైతులకు నీటి ఇబ్బందుల్లో కలుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నీళ్లు అందించాలనే ఉద్దేశంతోనే బడ్జెట్ సమావేశాలు ఉన్నా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ముందు రైతు శ్రేయ సు ముఖ్యమైన ఉద్దేశంతో దేవదూల మూడు ఫేస్ భారత్ మోటర్లను ఆనాటి ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాల వలన దేవాదుల ప్రాజెక్ట్ పై నిర్లక్ష్యం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగానే తాగునీరు సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి తాగునీటి సమస్యలు తలెత్తడానికి గత ప్రభుత్వ నిర్వాహమేనని అన్నారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి సాగునీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, సాగునీటి పారుదల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 18:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళ వారం నాడు డివిజన్ లోని కమలా నగర్ కాలనీ లో జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీవాసులతో కలసి నవ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఏలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని, అదేవిధంగా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఏఈ హేము నాయక్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజ్ గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, కాలనీ అధ్యక్షులు టీవీ రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సంగ్రం, దివాకర్ , మల్లికార్జున్ మరియు బీజేపీ నాయకులు ఎర్ర శ్రీకాంత్ కాలనీవాసులు ,తదితరులు పాల్గొన్నారు..

## రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 లో బెల్ట్ ల అరాచకాలు

- బెల్ట్ షాపుల అరాచకం-మహిళలపై దాడులు
- పలువురు కి గాయాలు- హాస్పిటల్ లో చికిత్సలు



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 18:**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోహెూలీ పండుగ సందర్భంగా రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం ను విక్రయించాయి. ఈ అక్రమ బెల్ట్ షాపుల దుకాణాలను మూసివేయాలని డిమాండ్ చేసిన మహిళలపై మద్యం మాఫియా అనుచితంగా ప్రవర్తించి, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురు మహిళలకు తీవ్ర గాయాలు కాగా, కొందరి చేతులు, కాళ్లు విరిగాయి. గాయపడిన బాధితులను మంగళ వారం నాడు ఆసుపత్రిలో బాధితులను సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి , రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి , ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్ , బి.ఓ.సి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెంది వెంకట్ వారు దాడిని తీవ్రంగా ఖండిస్తూ బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి, మహిళలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేసి అసెంబ్లీలో ఆమోదించినందుకు బీసీ జాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటుంది
- పి బడే సాబ్ హర్షం వ్యక్తం చేశారు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వైతాళికుడు గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం హర్షనీయమని తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి బడేసాబ్ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి కుమారుడు డాక్టర్ కృష్ణ వర్ధన్ కూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మన భాషను మన యాసను కాపాడిన వ్యక్తి, గోల్కొండ పత్రికను స్థాపించి తెలంగాణలో కవులు లేరన్న అపవాదాన్ని తెలంగాణలో కవులు ఉన్నారు అని 350 కవులను గోల్కొండ పత్రికలో రాసి చూపించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డి కే దక్కుతుంది, ప్రతాపరెడ్డి గొప్ప సాహితీవేత కొనియాడారు ఈ కార్యక్రమంలో గోల్కొండ సాయికి కళా సమితి అధ్యక్షులు డాక్టర్ అర్ధ చంద్రప్రకాశ్ రెడ్డి, దర్పణం సాహితీవేదిక ఉపాధ్యక్షులు రామకృష్ణ చంద్రమౌళి గోల్కొండ సాహితి కళా సమితి ఉపాధ్యక్షులు గంట మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## 40మంది రోగులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించిన కెఎల్ఆర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**
సీఎం ఆర్ ఎఫ్ తో రోగుల కుటుంబాల్లో చిరుదీపాలను సీఎం రేవంత్ రెడ్డి వెలిగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు, మంగళ వారం నాడు తుక్కుగూడ కార్యాలయంలో 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులు ఆస్పత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే తుక్కుగూడ తన కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని పెట్టి పార్టీలకు అతీతంగా నిరంతరం సీఎంఆర్ఎఫ్ పని చేయిస్తున్నట్లు తెలిపారు.రంగారెడ్డి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంఆర్ ఎఫ్ చెక్కులతో మహేశ్వరం నియోజకవర్గంలో వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపడం ద్వారా వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉన్నారని ఈ సేవా నా అదృష్టమనీ లక్ష్మారెడ్డి తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.1000 కోట్లకుపైగా నిధుల కేటాయించి వేలాది కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ఆశాజ్యోతి అయిందని కేఎల్ఆర్ తెలిపారు.ఆన్ లైన్ చేయటంతో డబ్బులు నేరుగా బాధితుల కుటుంబాలకే దళారులు లేకుండా అందుతున్నాయని కిచ్చెన్నగారు చెప్పారు.ఈ చెక్కుల పంపిణీలో రోగుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉంది కాంగ్రెస్సే పదవులు వస్తున్న వారు మాత్రం పార్టీ మారిన నాయకులకేనా ?

- పార్టీ మారిన వారికి పదవులు ఇస్తే.
- 30 ఏళ్లుగా జెండా మోసినవారికి జెండ కర్రనే దిక్కాయేనా?

**శంకర్ పల్లి వెలుతురు మార్చి 18**



శంకర్ పల్లి మున్సిపల్, మండలంలోని కాంగ్రెస్ పార్టీలో చేవెళ్ల నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తన వర్గ పోరులో నామినేట్ పదవులు ఇప్పించడం ద్వారా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేముకాంగ్రెస్ పార్టీలో నేను సీనియర్ అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది. అవమానంగా ఉంది ఈ దానికి కారణం మొత్తం పార్టీలో పెద్దతనం చేసే వాళ్ళదే 30 ఏళ్ల నుంచి పార్టీ కార్యకర్తగా ఉన్న వారిని అనగదొక్కుతూ ఉన్నారు . అలాంటప్పుడు ఇలాంటివారు ఎందుకు ముందుకు రారు పైసలు ఉన్నవాడికి పదవులు పైసలు లేని వారికి చేతిలో జెండా తప్ప మరి ఏమి మిగిలేది లేదు ఏ పార్టీలోనైనా కార్యకర్తకు జరిగేది అదే అందుకే ఏ పార్టీలో కార్యకర్త అయిన పార్టీలో ఆలోచించి అడుగు వేయాలి, ఆలోచించి మాట్లాడాలి, ఆలోచించి తిరగాలి తప్ప మరి చేసేది ఏమీ లేదు స్టేట్ కార్యకర్తలకే దిక్కులేదు అందులో మండల స్థాయి కార్యకర్తలు మనం ఎంత దీనిలో ఎవరు కూడా నోరు మెదపరు 40 సంవత్సరాల నుండి లేని కాంగ్రెస్ పార్టీలో దుస్థితి ఇప్పుడు ఇలా మొదలైంది. ఇది ఎవరి పాలన, ఎవరి పెత్తనం, ఎవరి బలం, ఎవరికి ఏమీ తెలియడం లేదు, ఇలాగే పార్టీ అధికార నాయకులు వారి పెత్తనంపై ఇలాగే చేస్తే ఇకపై ముందు పార్టీ కొనసాగే అవకాశాలు లేవని కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేయాల్సి వస్తుందని అంటున్నారు. చేయగలిగింది ఏమీ లేదు, అయినా నిన్నటి వరకు జడ్పిటిసి చేసిన వారికి వెంటనే పదవులు ఇవ్వడం వల్ల కార్యకర్తలలో రాజకీయాలు అంటేనే దూరంగా ఉండాలని ఆలోచనలు వస్తున్నాయని అంటున్నారు.

## మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

***అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**
మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ ఈరోజు అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం తగ్గలేదని గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి రెండు సార్లు అవకాశం కల్పించారని అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు కనుక ఈసారి జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు కల్పించి సామాజిక న్యాయం పాటించాలని సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు గారిని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఆంక్షలు అప్రజాస్వామికం నిషేధ ఉత్తర్వులను వెనక్కి తీసుకోండి

- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**



ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యమా లపై జారీచేసిన నిషేధ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఒక ప్రకటనలో అయన ప్రభుత్వం అన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమాలు, ఆందోళనలను నిషేధించడమంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలను నులిమేయడం అత్యంత దౌర్భాగ్యమని ఆరోపించారు. నిరంకుశ పోకడ లను మానుకొని, జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోరాటాల పురిటిగడ్డ, తెలంగాణ ఉద్య మానికి గుండెకాయలాంటి ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు విధించడం అప్రజా స్వామికమని అనిల్ కుమార్ ఆరోపించారు. నిరసన తెలిపే హక్కును హరిస్తూ ఆంక్షలు విధించడం అమానుషమని ప్రకటనలో మండిపడ్డారు. 'ఇది పూర్తి రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఓయూలో విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. నిరసన హక్కు ప్రతి పౌరుడికి ఉన్న ప్రాథమిక హక్కు అనే సంగతి యూనివర్సిటీ విసి మరిచారని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులను అణచివేయడం మాని.. వారి సమస్యలు తెలు సుకోవాలని ఆయన సూచించారు. తక్షణం ఆంక్షల ఉత్తర్వులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ తుంగలో తొక్కాలనే కుట్ర జరుగుతున్నది అన్నారు.

## తూళ్ళ దేవేందర్ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 18:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి హెూమ్ శాఖమాత్యులు మాజి రాజ్యసభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ గారి 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ గారి ఆధ్వర్యంలో దేవేందర్ గౌడ్ గారి నివాసనికి వెళ్లి వారికి పుష్పగుచ్చానిచ్చి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, శుభాకాంక్షలు తెలిపినవారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బిజెపి జిల్లా నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు తూళ్ళ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు, ఎస్ సి వర్గీకరణ బిల్లు శాసనసభ లో ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గుడ్ల అర్జున్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 18:**



మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు విజయవంతంగా శాసనసభలో ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడ్ల అర్జున్ అన్నారు నిన్న ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని ఎన్నో ఏళ్లుగా చిరకాల కోరికగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అమలుకు కూడా ముందడుగు పడడం సంతోషకరమని అయన అన్నారు అలాగే దేశంలోని సంపద, వనరులు పేద వర్గాలకు వారి జనాభా ప్రకారం వాటా దక్కేలా చూడాలన్న రాహుల్ గాంధీ గారి ఆలోచనలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళు _దని ఈ రెండు బిల్లులు శాసనసభలో ఆమోదం పొందేందుకు కృషి చేసిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క గారు, మరియు మంత్రి వర్యులకు,ఎమ్మెల్యే లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## వృత్తి నైపుణ్య కోర్సులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**వెలుతురు,హైదరబాద్ మార్చి 18 :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్న వృత్తి నైపుణ్య కోర్సులను నిరుద్యో గ యువత సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సూచించారు. మంగళ వారం నల్లకుంట సిండికేట్ బ్యాంక్ చౌర స్తా సమీపంలో గల రంజిత్ సాఫ్ట్ వర్ టెక్నాలజీస్ (ఆర్ఎస్ఓ)లో వృత్తి నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న ప్రత్యేక యువత స్నాతకోత్సవం జరిగింది. ఆర్ఎస్టీ సీఈవో, ఎండీ రంజిత్ కౌర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై సుమారు 60 మంది విద్యా ర్థులకు సర్టిఫికేట్లు అందజేసి మాట్లా డారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివ ర్సిటీలో నిరుద్యోగ యువతకు వివి ధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కోర్సులు పూ ర్తి చేసుకున్న యువత వివిధ రంగా లలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని చెప్పారు. ఆర్ఎస్, సీఎంఎస్, సీఎస్ఆర్ఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక(వికలాంగులు) యువతకు వృత్తి పరమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమ న్నారు. బంగారు తెలంగాణ కళ సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్, సీఎంఎస్, సీఎస్ఆర్ లాంటి సంస్థలు సహకారమందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్సీ సబ్ రీజినల్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ భూక్యా కాసిమ్, సీఎంఎస్ ఫౌండేషన్, సీఎస్ఆర్ హెడ్ రుషన్ పటేల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

***తనను హేళన చేశారని ఆరోపిస్తూ కార్పోరేటర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు***

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**



రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు,తనను అవమానించిన సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కార్పొరేటర్ సుజాత నాయక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది, ఈ కేసు పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, అయితే కార్పొరేటర్ ను మధు యాష్కీ గౌడ్ తో హనీమూన్ అంటూ ఇతర పదజాలం తో కూడిన ఏమ్మెల్యే వ్యాఖ్యలపై కార్పోరేటర్ సుజాత నాయక్ సోమవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది, అయితే పోలీసులు మంగళవారం నాడు ఏమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు,

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**ఆల్విన్ కాలనీ మార్చి 18 వెలుతురు:**



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ నగర్ లోని అంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అంగన్ వాడి కేంద్రంలో హాజరు పట్టి సరిగ్గా నోట్ చేయడంలేదని, రోజువారి వచ్చే పిల్లలను హాజరుపట్టిలో పొందుపరచి, పిల్లలకు పౌష్టికాహారం, గుడ్డు ఇస్తూ చదువు చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్, జానీ, ఖాజా, పద్మ, రేఖ, రైమ, ముంతాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా,మేడిపల్లి మండల కమిటి డైరీ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎక్సైజ్ సిఐ రవి ట్రాఫిక్ సీఐ రవీందర్





**మేడిపల్లి వెలుతురు:**
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (WJI) డైరీని నారపల్లి ఎక్సైజ్ స్టేషన్ సిఐ రవి, ఘట్కేసర్ ట్రాఫిక్ సీ ఐ రవీందర్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ రవి మాట్లాడుతూ... ప్రస్తుతం యువకులు కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి వైపు ఆకర్షితులవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శాఖ తరపున విస్తృత తనిఖీలు చేసి గంజాయి రవాణాను అరికట్టడానికి శాసశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. మీడియా ప్రతినిధులు సైతం గంజాయి మహమ్మారి అనర్థాలపై అవగాహన కల్పిస్తూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ రవీందర్ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, ఎండనక వాననక రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై మీడియాలో ప్రచారం చేసి వాహనదారులను అప్రమత్తం చేయడంలో మీడియా సైతం బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుజెఐ మేడిపల్లి మండల అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సీఎం చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకన్న, జాయింట్ సెక్రెటరీ నందీశ్వర్, అడ్వైజర్ శంకరా చారి,కమిటీ ప్రతినిధులు వేద ప్రకాష్,దీపక్, రమేష్ బాబు,కిరణ్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంటును మరమ్మత్తు చేయాలి


- **ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక అధికారులు చొరవ చూపాలి.**
- **వాటర్ ప్లాంటు ముందు సిపిఎం ధర్నా**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**
సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏడవ వార్డులో, ఉన్న ఉన్న మంచినీటి వాటర్ ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి, తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య డిమాండ్ చేశారు. వాటర్ ప్లాంట్ ముందు వార్డు ప్రజలతో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ రిపేర్ కావడంతో గ్రామ ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇతర వాటర్ ప్లాంట్లల్లో నిత్యం డబ్బులు వెచ్చించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గ్రామాల్లో పంచాయతీ పాలక వర్గాలు లేక ప్రజా పాలన పడకేసిందని ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. అదే విదంగా వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో 23 నుండి జరగబోయే ప్రజా చైతన్య పాదయాత్రలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీ బడుగు రమేష్,ఏరియా శాఖ కార్యదర్శులు దోమలపల్లి నర్సింహా, మోటే స్వామి, ఎండి అక్బర్,సిల్వరు మురళి,బొడ్డుపల్లి యాదమ్మ,దోమలపల్లి పారిజాత,బాలమ్మ అవనగంటి ధనమ్మ , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

- **తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి.రవిచంద్ర**



**రామన్నపేట వెలుతురు**
న్యూస్ మార్చి 18 ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని, మేడి. రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ,ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి, 60–80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ,ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, కాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చెసి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది. అన్నారు .నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొందాలని కోరారు.

## పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి

***కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు***

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**



నీర్నంల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య అనారోగ్యంతో ,మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ,ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల రాజు, మండల నాయకులు ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి,నాయకులు సుర్వి బాలరాజు, ఓర్స్ తిరుమలయ్య, సుర్వి అశోక్, యువజన నాయకులు ముత్యాల శివ ,నోముల వంశీ, చిప్పలపల్లి పరశురాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి.. అండగా ఉంటా.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ మార్చి 18 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న ఎమ్.డి మహబూబ్ పెద్ద కుమారుడు సమీర్ (25) ఈ నెల 11న కారులో ప్రయాణిస్తుండగా సంగారెడ్డి ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. మంగళవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇట్టి విషయమై చింతిస్తూ మహబూబ్ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆక్సిడెంట్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పరిధిలోకి రావడంతో కార్పొరేటర్ సీఐ కి ఫోన్ చేసి ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న వయస్సులో వ్యాపారంలో కోటి రూపాయల వరకు కుటుంబానికి సంపాదించిపెట్టిన చెట్టంత కొడుకు పోయి బాధపడుతున్న సమీర్ అమ్మా నాన్నలకు, తమ్ముడు, చెల్లికి కార్పొరేటర్ ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ ఏ ఆపదా వచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్లకు పిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని బాలానగర్ ఏమార్వో కీ వినతిపత్రం అందజేసిన సీఐటీయూ...

**కూకట్ పల్లి మార్చి 18 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల



తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు బిన్. సుదర్శన్ పాల్గొని మాట్లాడుతు ఆశల జీతాలు పెంచాలని, ఈ అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి ఆశలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. ఆశలకు ఇ ఎస్ ఐ, పిఎస్ లు కల్పించాలన్నారు. అనంతరం ఎంఆర్వో కీ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు అనిత, సబియా, ఆశలు సంతోష్ భాయ్, కవిత, విజయ లక్ష్మి, సుమలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి సీఐ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపిన పిడికిటి గోపాల్ చౌదరి

**కూకట్ పల్లి మార్చి 18 వెలుతురు:**



కూకట్ పల్లి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ ను మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి మర్యాద పూర్వకంగా కలసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- **ప్రజా సమస్యలపై జరిగే సిపిఎం పాదయాత్రలో, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలి.**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**
ఉపాధి హామీ కూలీలకు, పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి రోజుకు కూలి 500 రూపాయలు చెల్లింలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో, మాట్లాడి అనంతరం మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో, జరిగే ప్రజా చైతన్య పాదయాత్ర గోడ పత్రిక ఉపాధి కూలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒక వ్యక్తికి కనీసం 200రోజులు పని కల్పించాలని. పని ప్రదేశాల్లో, కనీస వసతులైన టెంటు, మంచినీరు, ప్రథమ చికిత్స వైద్య సదుపాయాలు కల్పించడంలేదన్నారు.వడదెబ్బతో మరణించిన కూలీలకు ఎక్సగ్రెషియా అందివవ్వాలన్నారు. మండలంలో ప్రజాసమస్యలపై జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,నాయకులు ఎర్ర రవీందర్,శానగొండ వెంకటేశ్వర్లు,వేముల మల్లేష్, పబ్బు స్వామి, శానగొండ రాము, పల్లె సత్యం, కునూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో, భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బీ ఆర్ ఎస్ వి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా కండిస్తున్నాం.

***జెట్టి శివ ప్రసాద్ యాదవ్ బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు***



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**

సామాజిక ప్రజా ఉద్యమాలకు, వేదిక అయిన ఓయూలో, విద్యార్థులు నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయం. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి దొడ్డి దారిన రావచ్చు.కానీ ఓయూ విద్యార్థులు విద్య, నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్పా? విద్యాశాఖను తనదగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి ని రద్దు చేయాలనీ, కుట్రలు మానాలని డిమాండ్ చరిస్తున్నాం. 100 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో, ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా నిర్బంధాలను కొనసాగించలేదు. సమాఖ్య రాష్ట్రము లో కూడా రేవంత్ రెడ్డిల ఎవరు నిర్బంధాలను విధించలేదు. ముల్కి ఉద్యమాలు ,తెలంగాణ ఉద్యమాలు ,సామజిక ఉద్యమాలకు ప్రజల తరుపున మాట్లాడే, గొంతుకలు ఓయూ విద్యార్థులు అలంటి విద్యార్థులను స్వేచ్ఛ హరించే సర్క్యూలర్ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం.కాంగ్రెస్ కార్యకర్తల ప్రోగ్రాంలకు అనుమతులు అవసరం లేదు కానీ సమస్యలమీద మాట్లాడితే, కేసులా ?

## సీతారామచంద్రస్వామి నూతన దేవాలయ కమిటీకి ఘనంగా సన్మానం

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 18 :**



మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి నరసింహ, వరకాల వెన్నెల రవి గౌడ్ లను చౌటుప్పల వివిధ రంగాల నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు గౌడ్, రాఘవరెడ్డి, మున్సిపల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ లు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లింగాచారి కాసోజు నరసింహ చారి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు భీముడి మోహన్ రెడ్డి, తడక అమర్, కాసోజు మధు,దుర్గమ్మ గుడి దేవాలయ అధ్యక్షుడు తూర్పాటి శంకర్ స్వామి వారి బృందం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పస్తం యాదయ్య, తూర్పాటి దశరథ, పస్తం బుజ్జమ్మ, రాంబాబు, కళ్లెం సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా అవార్డు అందుకుంటున్న మేడి సాక్షి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**

బోగారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ ,రేవతిల కుమార్తె మేడి సాక్షి జిల్లా స్థాయి ర్యాంకు అందుకుంటున్న సందర్భం శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా బెస్ట్ అవార్డు అందుకున్న మేడి సాక్షి మేడి కృష్ణ ఆంధ్రజ్యోతి కూతురు మేడి సాక్షిత సంస్థాన్ నిర్వహించిన మ్యాథమెటిక్స్ పరీక్షలో, జిల్లా స్థాయి ఉత్తమ ర్యాంకు సాధించిన సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో, ఫౌండేషన్ పెద్దల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం.. చిన్నారి సాక్షి ది పలువురు ప్రముఖులు అభినందించారు.

## తాజా మాజీ సర్పంచుల సమస్యలపై ఆందోళనలు- అరెస్ట్ చేసిన పోలీసులు





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 18:**

అసెంబ్లీ ముందు తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించా లని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, వెంటనే బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు, కాగా తాము సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యేలకు ,మంత్రులకు వినపత్రం అందజేయాలని వస్తే తమను పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని యాదయ్య గౌడ్ మండిపడ్డారు, అసెంబ్లీకి చేరుకున్న సర్పంచులను పోలీసులు అడ్డ కోవడంతో తాజా మాజీ సర్పంచులు ఆందోళన,నిరసన లకు దిగారు పోలీసులు వారిని అరెస్ట్ చేయడం జరిగింది,

## ప్రభుత్వ దౌర్జన్యం నశించాలి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**



ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను హామీలను, అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా, ప్రధాన ప్రతిపక్షం పై దిగజారుడు మాటలు మాట్లాడుకుంటూ, ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేసుకుంటూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను అవహేళన చేసుకుంటూ అసభ్య పదజాలంతో, మాట్లాడడం మంచి పద్ధతి కాదు అని, టిఆర్ఎస్వి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో, భాగంగా రామన్నపేట మండలంలోని పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. అరెస్టు అయిన వారు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ, కొమ్మయ్య గూడెం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీశైలం, మోటి నరేష్, గుజ్జుల సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు నల్ల సైదులు, అంబాల అశోక్, పండుగ వెంకన్న, నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన నాయకుడు మునికుంట్ల ఎల్లయ్య

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 18**



కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన ఆదర్శ నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య, అని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట సిపిఎం సీనియర్ నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో, జోహార్లు అర్పించి ఎల్లయ్య సిపిఎం ఉద్యమ నిర్మాణంలో, కీలక భూమిక పోషించి కందాల రంగారెడ్డి అనుచరుడిగా, అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. గీత కార్మిక సంఘంలో, గీత వృత్తి కోసం వృత్తిదారుల పరిరక్షణ కోసం పాటుపడినారు. చిన్నతనం నుండే కడవరకు విడవని నాయకుడు మణికుంట్ల ఎల్లయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడమే ఎల్లయ్యకు మనమిచ్చే ఘననివాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, నాయకులు గాదె నరేందర్ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, బాండ్లపల్లి సత్యం, ఆముదం ఆంజనేయులు,బెడిద లచ్చయ్య, పల్లె సత్యం, రాసాల రమేష్, బావండ్లపల్లి అనిత,మునికుంట్ల రాణి, తరిగొప్పుల వెంకటరెడ్డి వేముల మల్లేశం,పబ్బు స్వామి, అప్పం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి అసెంబ్లీలో ఉంటే కాంగ్రెస్ పార్టీ కి ఉచ్చపడుతుంది

- **స్పీకర్ అంటే స్పీకరే.. దళిత స్పీకర్, రెడ్డి స్పీకర్ ఉండడు**
- **స్పీకర్ అనే వాళ్ళను దళితుడు, దళితుడు అని కాంగ్రెస్ వాళ్ళే అవమానిస్తున్నారు**

**వెలుతురు, నల్గొండ జిల్లా, మార్చి 18:**



ఒక పదవి వచ్చిన తర్వాత కూడా ఆయనను దళితుడుగా కాంగ్రెస్ పార్టీ చూస్తున్నారు కానీ స్పీకర్గా చూడటం లేదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విమర్శించారు, శాసన సభలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ను ఏమీ అనలేదనీ మీకు జగదీష్ రెడ్డి అసెంబ్లీలో ఉంటే ఉచ్చపడుతుందనీ అందుకే ఆయన ను సభ నుంచి సస్పెండ్ చేశారనీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తెలిపారు, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని ఆయన విమర్శించారు, తెలంగాణ రాష్ట్ర రైతులు, ప్రజలు నేడు సాగు నీరు, త్రాగు నీటి కోసం పోరాటం చేస్తున్నారని చెప్పారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు, ప్రజలు అంధకారం లోకి పోతున్నారని కిశోర్ కుమార్ విమర్శించారు, కాంగ్రెస్ గాలి మాటలు గాలి పాలన లో నడుస్తుందని విమర్శించారు, రాష్ట్రంలో అన్ని వర్గాలు అభివృద్ధి కి దూరంగా పోతున్నారని కిషోర్ కుమార్ అన్నారు,

## యాదగిరిగుట్ట టెంపుల్ పై అసెంబ్లీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 18:**



టీటీడీ తరహాలో యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ వైటీడీఏ ను యాదగిరిగుట్ట దేవస్థానం వైజీడీ గా మార్చాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు, ఆయన శాసన సభలో మాట్లాడుతూ తరతరాలుగా వాడుక భాషలో ఈ ప్రాంతాన్ని యాదగిరిగుట్ట అనే పిలుస్తారు,మా చిన్నప్పుడు ఎడ్ల బండ్ల మీద యాదగిరిగుట్ట కు వెళ్లే వాళ్ళం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మీరు అధికారంలోకి వచ్చారు కాబట్టి యాదాద్రి టెంపుల్ కట్టారు అప్పుడు మేము అధికారంలోకి వచ్చినా కూడా టెంపుల్ కట్టే వాళ్ళం అని రాజగోపాల్ రెడ్డి అన్నారు, మీ సొంత డబ్బులతో యాదాద్రి టెంపుల్ కట్టలేదు ప్రజాధనంతోనే కట్టారనీ చెప్పారు,కట్టడం గొప్ప విషయం కాకపోతే మీరు కట్టినవి కొన్ని కూలిపోయాయి ఇది దేవుడిది కాబట్టి కూలిపోలేదని ఆయన విమర్శించారు,ఏది ఏమైనా గుడి కట్టడాన్ని అభినందిస్తున్నాం దీంట్లో రాజకీయం ఏమీ లేదు.. మేము మంచి పనులు చేస్తున్నప్పుడు మీరు కూడా అభినందించండి అంటూ ఆయన కోరారు,ఇన్ని వేల కోట్లు పెట్టి గుడి కట్టారు.. కానీ ప్రారంభోత్సవం మాత్రం కేవలం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ,ముఖ్యమంత్రే చేశారు అప్పుడు నేను మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్నా కూడా కనీసం నన్ను పిలవలేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు,ఆనాటి మీ పరిపాలన రాజుల పరిపాలన రాచరిక పరిపాలన ఆ మాట మీరు ఒప్పుకోవాలన్నారు, ప్రారంభోత్సవం ఎంతో గొప్పగా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక గురువులను పిలిచి, ప్రధానమంత్రి ని పిలిచి గొప్పగా చేస్తారని అనుకున్నాం. అయితే చిన్న జీయర్ స్వామితో భేదాభిప్రాయాలు వచ్చి పక్కన పెట్టారు ఆయనను పిలవలేదని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు, ఎంతోమంది త్యాగాల పునాదుల మీద ఆలయ నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణం వల్ల ఎందరో చిరు వ్యాపారులు నిర్వాసితులయ్యారు ఇది అందరూ ఒప్పుకోవాల్సిందే అని అన్నారు,భవిష్యత్తులో లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు,

## శాసనసభలో వైటీడీ బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ప్రసంగించిన మంత్రి కొండా సురేఖ

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 18:**

గతంలో యాదగిరిగుట్టపై భక్తులకు కనీస వసతులు ఉండేవి కావు. తాగునీరు, టాయిలెట్స్, డార్మెంటరీ వంటి వసతులు ఉండేవి కావు. దీని వల్ల భక్తులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొనేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోట్లాది రుపాయాలతో అక్కడ వసతులు ఏర్పాటు చేశాము. ప్రస్తుతం ఏటా రూ. 200 కోట్ల పైచిలుకు ఆదాయం సమకూరుతోంది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం యాదగిరిగుట్టలో టీటీడీ స్థాయిలో పాలకమండలి ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో చట్ట సవరణకై ఈ బిల్లును ప్రవేశపెట్టాము. ఈ బిల్లు ఆమోదం పొందిన అనంతరం ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది వైటీడీ ట్రస్టు బోర్డుగా పరగణించబడుతుంది. ఏటా వంద కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న సంస్థలకు మెరుగైన వనరులను అందించి సమసర్థవంతంగా కార్యకలాపాలను నిర్ధారించడమే ఈ బిల్లు ఉద్దేశం. ఛైర్మన్ నేతృత్వంలో వివిధ అనుభవజ్ఞులైన, అంకితభావం కలిగిన ట్రస్టీలను నియమించే అవకాశాన్ని కూడా ఈ బిల్లు ప్రభుత్వానికి వీలుకల్పిస్తుంది. రోజూ 50 వేల మంది ఆలయాన్ని సందర్శిస్తుంటారు. యాదగిరిగుట్ట ఆలయానికి 1241 ఎకరాల భూమి ఉంది. బిల్లు తరువాత ఆ ప్రాంతం అంతా కూడా టెంపుల్ సిటీగా మారబోతుంది.

అటానమస్ పవర్ కలిగి ఉంటుంది. ఈ 1241 ఎకారల్లో 6 గ్రామాలు, 3 మున్సిపాలిటీలు, 3 గ్రామ పంచాయతీలు ఇందులో విలీనం కాబోతున్నాయి. ప్రభుత్వం అధికారిక ప్రకటన తరువాత సదరు దేవాలయం పట్టణ ప్రాంతాన్ని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం - 218, సెక్షన్ 5 కింద టౌన్షిప్గా ప్రకటిస్తాము. దీన్ని టీటీడీ మాదిరిగానే వైటీడీగా పరిగణించడం జరుగుతుంది. వైటీడీ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు తెలంగాణ చారిటబుల్ మరియు హిందుమత సంస్థలు మరియు ఎండోమెంట్ చట్టం - 1987 ప్రకారం అవసరమైన సవరణలతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని ఈ బిల్లులో ప్రతిపాదించడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధితుడికి 25 వేల రూపాయల విలువైన సామాగ్రి అందజేత

**జహీరాబాద్ వెలుతురు మార్చి 18:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని రాచ్చన్న పేట్ లో ఆదివారం రోజు అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల సంబంధించిన అగ్నిప్రమాదంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన కార్పెంటర్ మారుతికి సంబంధించిన దుకాణం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. దింతో షాపులో ఉన్న మొత్తం సామాగ్రి తో పాటు పాటు తన ద్విచక్ర వాహనం కూడా కాలిపోయి బూడిద అయ్యింది. బ్రతుకుతెరువు కోల్పోయి దీనావస్థలో ఉన్న మారుతికి అండగా నిలబడి సహాయం అందించాలని సదుద్దేశంతో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామారవి కిరణ్ తాను చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం పదవ తరగతి పూర్వ విద్యార్థులకు (1999 batch) సామాజిక మాధ్యమాల ద్వారా ఇట్టి విషయాన్ని తెలపడం జరిగింది. నామ రవికిరణ్ తో పాటు వారి మిత్రులు ఇట్టి విషయంపై తక్షణమే స్పందించి మంగళవారం బాధితుడు మారుతికి 25 వేల రూపాయల విలువైన వడ్రంగి పరికరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు మారుతి మాట్లాడుతూ కష్టకాలంలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న తనను ఆదుకున్నందుకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ (1999 batch) పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామారవి కిరణ్ తోపాటు పూర్వ విద్యార్థులు అల్లాడి వేణుగోపాల్, గొల్ల ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.



## ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చ్ 18 :**

మున్సిపల్ పరిధిలో మంగళవారం రోజునజరిగిన విలేకరుల సమావేశంలో మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర్య MLA అభ్యర్థి చెరుకు శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిషేదిస్తూ ఓయూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. అతను మాట్లాడుతూ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్న పాలన వ్యవస్థలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ ప్రథమ ప్రతి పక్షంగా వ్యవహారిస్తూ ప్రజా గొంతుక గా ప్రజల వాదన వినిపించిందని ఇప్పుడు ధర్నాలు, నిరసనలు చెయ్యొద్దని నిషేదిస్తే ప్రభుత్వాలు విచ్చలవిడిగా వ్యవహరిస్తాయని మండిపడ్డారు.ప్రభుత్వాలు, అధికారులు తమ విధులను సరిగ్గా వ్యవహారిస్తే ధర్నాలు చేసే పరిస్థితి ఎందుకోస్తుందని ఎద్దేవా చేశారు, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి దేశానికి దిక్సూచి ఐన ఓయూ లో అధికారులు ఆంక్షలు విధిస్తూ, విద్యార్థుల హక్కులని హరిస్తూ అప్రజాస్వామిక వాతావరణం తీసుకోస్తున్నారని దీని వల్ల ప్రభుత్వానికే నష్టం అని ఓయూ అధికారులు వెంటనే సర్కులర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులకు సంఘీభావం తెలియచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్






**వెంశూర్ వెలుతురు మార్చి 18:**

మంగళవారం రోజున వెంశూర్ మండల కేంద్రము లో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం SC రిజర్వేషన్ ను ఏబీసీ వర్గీకరణ చేయాలని నిరసన దీక్ష చేస్తున్న శిబిరానికి స్థానిక బీజేపీ నాయకుల తో కలిసి వెళ్లి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులకు సంఘీభావం తెలియ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వీ రమేష్, నియోజక వర్గం కన్వీనర్ వీరంరాజు పర్సా రాంబాబు బలకృష్ణారెడ్డి మట్టా ప్రసాద్ నాని మండల అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి తదితరులు

## ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలి

### - అబ్రహం మాదిగ



**జహీరాబాద్ వెలుతురు మార్చి 18:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు కోహీర్ మండల అధ్యక్షులు బి రవికుమార్ ఆధ్వర్యంలో ఉల్లాస్ మాదిగ సమన్వయంతో 7వ రోజు జరుగుతున్న దీక్షకు మ్యాతరి ప్రసాద్ కుమార్, బండి మోహన్ లు పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు. ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీంకోర్టు గుర్తించి తీర్పుచెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు. మందకృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని పేర్కొన్నారు. త్వరలోనే జరగబోయే మంత్రివర్గ విస్తరణ లో మాదిలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్మి పద్మారావు ఎమ్మెఎస్పీ జిల్లా సహాయ కార్యదర్శి, రాయికోటి నర్సింములు మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు, కర్నె రాజు, దయానంద్, పవన్ కుమార్, మద్రి రాజు, ధనరాజ్,రాజు,ప్రేమరాజ్, సుకుమార్, కిట్టు, శ్రీనివాస్, సురేష్,పక్షిరాజు మాదిగ లు పాల్గొన్నారు

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

- కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం
- మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం



**అమరావతి, మార్చి18( వెలుతురు):**
50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

# ప్రజాప్రతినిధులకు లడ్డూలాంటి వార్త

- ఆదివారం కూడా విఐపి బ్రేక్ దర్శనాలకు అనుమతి



**తిరుమల, మార్చి18( వెలుతురు):**
ఏపీ ప్రజాప్రతినిధులకు కూడా టీటీడీ లడ్డూలాంటి కబురు పంపింది. ఇప్పటివరకు సోమవారం నుంచి గురువారం వరకు మాత్రమే వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తుండగా.. ఇకపై ఆదివారం రోజు కూడా వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేసేందుకు టీటీడీ అంగీకరించింది. మొత్తంగా ఈప్రకటనతో ప్రజాప్రతినిధులకు ఊరట కలిగిందని చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే టీటీడీ శుభవార్త అందించింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణ ప్రారంభించేందుకు ఏర్పాట్లు- చేస్తుంది. సోమ, మంగళవారాలలో విఐపి బ్రేక్ దర్శనాలు.. బుధ, గురువారాలలో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలపై జారీ చేయనుంది. ఇదే సమయంలో మరోవైపు ఏపీ ప్రజా ప్రతినిధులకు కూడా తీపి కబురు చెప్పింది.. ఇప్పటి వరకు వారానికి నాలుగు రోజులు మాత్రమే సిఫార్సు లేఖలు పరిగణలోకి తీసుకుంటున్న టిటిడి ఇకపై ఏపీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సిఫార్సులేఖలపై ఆదివారం కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలు జారీ చేయనుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలను తిరుమలలో పరిగణలోకి తీసుకోవాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం.. వెంటనే ఏపీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలపై వారానికి రెండు రోజులు బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేయాలంటూ టీటీడీని ఆదేశించడం.. అదే విషయాన్ని తెలంగాణ సీఎంకు తెలియజేయడంతో తెలంగాణ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా తిరుమలలో తమ ప్రతినిధిని ఓఎస్డీగా నియమించింది. రెండు రోజుల క్రితం శ్రీవారి దర్శనానికి విచ్చేసిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అయితే ఏకంగా అటురాష్ట్ర ప్రభుత్వానికి ఇటు టీటీడీకి అల్టిమేటం ఇచ్చేశారు. రానున్న వేసవిలో తమ సిఫార్సు లేఖలు తెలంగాణ ప్రజలకు జారీ చేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకోకపోతే తెలంగాణ ప్రజాప్రతినిధులు అందరూ తిరుమలకు చేరుకొని టీటీడీతో తేల్చుకుంటామంటూ హెచ్చరిక జారీ చేశారు. ఇదే అంశం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడం రెండు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన శ్రీనివాస కళ్యాణం సందర్భంగా టిటిడి అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణను 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లుటిటిడి పత్రిక ప్రకటన విడుదల చేసింది.మరోవైపు సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ ఎలా సర్దుబాటు చేస్తుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**
తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

# కిలాడీ లేడీ అరెస్టు

- విచారణలో బయటపడ్డ ఘోరాలు



**వరంగల్, మార్చి18( వెలుతురు):**
కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురిని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో



పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని పోలీసులు చెబుతున్నారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ



**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**
కొన్ని సందర్భాల్లో రాహుల్ గాంధీ – రేవంత్ రెడ్డికి కాస్త గ్యాప్ ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ.. మిగతా సందర్భాల్లో పాలు, పంచదార లాగే సాగిపోతోంది. పార్టీపై రేవంత్ రెడ్డి ఒకరకంగా పూర్తిస్థాయిలో పట్టు సాధించారని చెప్పవచ్చు. కొన్ని శాఖల మీద మాత్రం ఇప్పటికి.. ఇద్దరు ముగ్గురు మంత్రుల మీద కూడా రేవంత్ రెడ్డి పెత్తనం సాధించలేకపోతున్నారు. ఇది ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ.. అధిష్టానం ఒత్తిడి వల్లే ఇదంతా జరుగుతోందని సమాచారం.. ఇక రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా దాదాపు ఏడాది పరిపాలనను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పథకాల విషయంలో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ.. మిగతా వాటికి సంబంధించి అమలు అంతంతమాత్రమే జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ఇప్పుడు అమలు చేయడంలో విఫలమవుతున్నారని మండిపడుతోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి పరిపాలన సాగించలేరని.. వచ్చేసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా శనివారం స్పష్టత ఇచ్చారు..ఇప్పటికే ఏడాది పాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వచ్చేసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని.. తను ముఖ్యమంత్రి అవుతానని నిండు శాసనసభ వేదికగా ప్రకటించారు. " అనుమానమే లేదు.. ఎంతో కష్టపడి ఇక్కడ దాకా వచ్చాను. నేరుగా ముఖ్యమంత్రి అయ్యాను. ఏడాదిపాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేశాను. ఇంకా నాలుగు సంవత్సరాల పాటు పరిపాలన సాగించాల్సి ఉంది. వచ్చే టర్మ్ కూడా నేనే ముఖ్యమంత్రి అవుతానని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనకు అంత కాన్ఫిడెన్స్ ఎక్కడిది? అనే ప్రశ్న తెలంగాణ రాజకీయాలలో వ్యక్తమౌతోంది. రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వపరంగా లోటుపాట్లు కనిపిస్తున్నప్పటికీ.. రెండోసారి కూడా ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయిలో బలం కోల్పోయిందని.. కాంగ్రెస్ పార్టీ బలాన్ని అలాగే ఉంచుకుందని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిందని.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే పోటీ ఉంటుందని.. అందువల్లే రేవంత్ రెడ్డి ఆ తరహా వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తన తరఫున అభ్యర్థిని పోటీలో దించలేదు. అందువల్లే రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి.. తన నాయకత్వాన్ని అధిష్టానం ముందు ఉంచి.. ముఖ్యమంత్రి అవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ రెండవ సారి కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయిన రెండవ వ్యక్తిగా రేవంత్ రెడ్డి నిలుస్తారు. ఎందుకంటే 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా కెసిఆర్ రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలపాటు పరిపాలన సాగించారు.

# పవన్, లోకేశ్‌కు కీలక బాధ్యతలు



**విజయవాడ, మార్చి18( వెలుతురు):**
చంద్రబాబుదూకుడుగా ఉన్నారు. దూకుడు మీద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకవైపు పాలనను పరుగులు ఎక్కిస్తూనే మరోవైపు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఏకకాలంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపించాలన్న ప్రయత్నంలో ఉన్నారు. ఇంకోవైపు పోలవరం ప్రాజెక్టు పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్తో పాటు మంత్రి లోకేష్ కు ఆయన కొన్ని రకాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. వీలైనంతవరకూ రాజకీయ అంశాలకు సంబంధించి ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసింది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తోంది. అందుకే ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టు పాలనను అందించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో మే నెల నుంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. నిధుల సమీకరణతో పాటు కేంద్రంతో సమన్వయానికి చంద్రబాబు విలువైన సమయాన్ని కేటాయిస్తారని తెలుస్తోంది.మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. రాజకీయంగా కూడా కూటమికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ఇంకో వైపు టిడిపి, జనసేన మధ్య విభేదాలు ప్రారంభమైనట్లు కనిపిస్తున్నాయి. ఇటువంటి సమయంలో చంద్రబాబు పూర్తిస్థాయిలో రాజకీయ అంశాలపై దృష్టి పెట్టె పరిస్థితి లేదు. అందుకే జనసేన నుంచి పవన్, టిడిపి నుంచి లోకేష్ రాజకీయ అంశాలకు సంబంధించి బాధ్యతలు తీసుకుంటారని తెలుస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఒకటికి రెండుసార్లు పార్టీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించుకుందామని.. మరోసారి జగన్మోహన్ రెడ్డికి చాన్స్ ఇస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని కూడా పవన్ హెచ్చరించారు. .అదే సమయంలో లోకేష్సైతం టిడిపి శ్రేణులను కట్టడి చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి మరో 15 ఏళ్లపాటు కొనసాగాలని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. దానిని చెప్పే పరిస్థితి ఉండకూడదని లోకేష్ సైతం పార్టీ శ్రేణులను సర్దుబాటు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది. రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించే అవకాశం ఉంది. అందుకే తెలుగుదేశం పార్టీ పరంగా ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు లోకేష్ తనవంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికివారుగా తమ పార్టీలను బలోపేతం చేస్తూనే.. సమన్వయంతో ముందుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ విషయంలో చంద్రబాబు ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు అప్పగించారు. మరి వారు ఎంతవరకు వర్కౌట్ చేస్తారో చూడాలి.

# ఉపాధిహామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ.ఈ.లు, ఎ.ఈ.ఈ.లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సి.సి. రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహారీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔరంగజేబ్ సమాధి తొలగింపునకు డిమాండ్

- నాగపూర్‌లో హింసాత్మక ఘటనలు
- పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలు




**ముంబై , మార్చి18( వెలుతురు):**
మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది. నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్‌కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు– ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్‌పుర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్‌పేట్, లకడ్‌గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్‌దర, నందన్‌వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్‌నగర్‌లలో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక, నాగ్‌పుర్‌లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు– ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు– అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్నానికల్లా కొత్వాలి, గణేశ్‌పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నిస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

- ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం
- ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మార్చి18( వెలుతురు):**
ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో వైకాపా దాడులు

- దాడులకు తెగబడ్డ వారిపై కేసులు నమోదు చేయండి
- సిపికి ఆదేశాలు ఇచ్చిన హోంమంత్రి అనిత




**అమరావతి, మార్చి18( వెలుతురు):**
ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు తిరుణాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. అడ్డుకున్న పోలీసుసిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో పోలీసులకు గాయాలయ్యాయి. లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరుణాలలో తెలుగుదేశం , జనసేన, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో ప్రభల ఊరేగింపు జరిగింది. టీడీపీకి చెందిన ప్రభ సెంటర్లో ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రభ వర్గం రెచ్చగొట్టే చర్యలకు దిగింది. వాటర్ ప్యాకెట్లు బాటిళ్లు రాళ్లు విసిరారు. ఇది గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపైనా రాళ్లు, వాటర్ ప్యాకెట్‌లు విసిరారు. ఈ ఘటనలో నలుగురు పోలీసు సిబ్బంది, ప్రజలకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. రెచ్చగొట్టేలా దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేశారు. కాగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందస్తు ప్రణాళికతోనే రెచ్చగొట్టే చర్యలకు దిగి.. పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు కూడా గాయపడ్డారు.

# వరంగల్ సభ నుంచి ఇక టీఆర్ఎస్సే

**వరంగల్, మార్చి 18, ( వెలుతురు)**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చేందుకు పార్టీ అధినేత కేసీఆర్ సిద్ధమయినట్లు తెలిసింది. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన చేయనున్నారని సమాచారం. వరంగల్ లో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 27వ తేదీన రజతోత్సవ వేడుకలు వరంగల్ వేదికగా జరగనున్నాయి. ఈ సభకు దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. ఈ సభలోనే బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా మారుతుందని ముఖ్య నేతలు చెబుతున్నారు. ఈ మేరకు కేసీఆర్ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించినట్లు తెలిసింది. నేతల డిమాండ్ కూడా అదే కావడంతో దీనికి ఇక తిరుగుండదని భావిస్తున్నారు. ఇరవై ఐదో ఏట అడుగు... 2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది. ఈ ఇరవై ఐదేళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. 2001 నుంచి 2014 వరకూ అనేక ఎన్నికల్లో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని చట్ట సభల్లో చోటు దక్కించుకున్న నాటి టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ రాజకీయ




పోరాటంతోనే సాధ్యమని కేసీఆర్ బలంగా నమ్మారు. రాజకీయ పోరాటాలతో పాటు లాబీయింగ్ అవసరమని భావించి ఎప్పటికప్పుడు రాజీనామాలు చేస్తూ ఉప ఎన్నికల్లో తిరిగి విజయం సాధిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజల్లో బలంగా నింపగలిగారు. అలా దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు. ఇదే సమయంలో తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో కూడా కేసీఆర్ సక్సెస్ అయ్యారు. తెలంగాణలో అందరి నోట ఏకైక నినాదం ప్రత్యేక రాష్ట్రం. ఈ నినాదాన్ని అందుకుని కేసీఆర్ ఆమరణదీక్ష చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చింది. ఇలా టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా వచ్చినా తర్వాత జనం గుండెల్లో గూడుకట్టుకున్న సెంటిమెంట్ తో 2014, 2018 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. అయితే రెండు సార్లు అధికారంలోకి రావడంతో కేసీఆర్ ఫోకస్ జాతీయ రాజకీయాలపై పడింది. ఆయన ఢిల్లీని శాసించాలనుకున్నారు 2023 ఎన్నికలకు ముందు... అదే రాష్ట్రంలో పార్టీ పాలిట శాపంగా మారిందంటారు. 2023 ఎన్నికలకు ముందు అంటే 2022 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని, మహారాష్ట్ర,ఒడిశా, ఏపీలలో సీట్లు సాధించాలనుకున్న గులాబీ బాస్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఝలక్ ఇచ్చారు. దీంతో నేతలు కూడా ఎక్కువ మంది టీఆర్ఎస్ ను ఇంటి పార్టీగా భావించారని, బీఆర్ఎస్ వల్లనే ఓటమి చెందామని పలువురు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బహిరంగ సభలో తిరిగి బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

# అసెంబ్లీలో ఏం జరగబోతోంది...

**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**
కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు. . కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్ తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు.పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళ్తుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను





ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హెూదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్ గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హెూం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్ ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్ కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్ ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్ గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్ లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్ గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్షాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు హెూండెలివరీ

## టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు

**ఖమ్మం మార్చి18( వెలుతురు):**
శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లకు నేరుగా చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలను హెూండెలివరీ చేసే పవిత్ర కార్యానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.రాములోరి తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వెబ్‌సైట్ లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ హెూండెలివరీ చేస్తుంది.ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు....భద్రాచలం సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాములోరి కల్యాణం కన్నులారా చూసేందుకు భద్రాద్రి వెళ్తుంటారు. సీతారాముల కల్యాణం వీక్షించిన అనంతరం తలాంబ్రాలు ఇంటికి తెచ్చుకోవడం ఆనవాయితీ. అయితే భద్రాద్రి వెళ్లకపోయినా రాములోరి కల్యాణ తలంబ్రాలు పొందేందుకు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రాములోరి కల్యాణ తలంబ్రాలు హెూండెలివరరీ చేస్తుంది.హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ



సజ్జనార్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు.భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040–69440069, 040–69440000ను సంప్రదించాలని సూచించారు.

### దాతలకు ఉచితంగా టిక్కెట్లు

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం రామాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. రాములోరి కల్యాణం, లోక కల్యాణంగా భావిస్తారు. ప్రతీయేటా భద్రాచలం దేవస్థానంలోని మిథిలా స్టేడియంలో జరిగే ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ క్రమంలో స్వామివారి కల్యాణం వీక్షించేందుకు టికెట్లకోసం భక్తులు పోటీ పడుతుంటారు. అయితే, ఈసారి దాతలకు ఉచితంగా రాములోరి కల్యాణం టికెట్లు ఇవ్వనున్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా స్టేడియంలో సీతారాముల కల్యాణంను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులకు శ్రీరామనవమి సందర్భంగా (ఏప్రిల్ 6న) మిథిలా స్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణంలో పాల్గొనేందుకు ఉచితంగా రెండు టిక్కెట్లు ఇస్తున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు. వారికోసం ప్రత్యేకంగా ఒక సెక్టార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయితే, మార్చి 26లోపు రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులు దేవస్థానంలో లేఖను అందజేయాలని ఈవో సూచించారు.ఏప్రిల్ 6న రాములోరి కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 4 నుంచి 7వ తేదీ వరకు దేవస్థానం తరపున కాటేజీలు, గదులు ఇవ్వలేమని, బుకింగ్ ఉండదని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో కోరారు. ఇదిలాఉంటే.. తెలంగాణ ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు సీతారాముల కల్యాణానికి రూ.13వేల విలువైన 500 గ్రాముల ముత్యాల తలంబ్రాలను ఈవోకు అందజేశారు.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.



# విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.



# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులుగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపుట్ జిల్లాలో జరుగుతుంది.



# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?



పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# కోర్టు మూవీలో అందరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ శ్రీదేవి



కోర్టు మూవీలో జాబిలి పాత్రలో తన నటనతో అందరినీ మాయ చేస్తున్న ముద్దుగుమ్మ శ్రీదేవి. ఈ అమ్మడుగు గురించి ఎంత చెప్పినా తక్కువే. తళుక్కుమనే అందం ఈ బ్యూటీ సొంతం. కోర్టు మూవీ రిలీజైన తర్వాత ఈ బ్యూటీ గురించి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నాని నిర్మాతగా ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కోర్టు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఇందులో పేదింటి అమ్మాయిగా శ్రీదేవి జాబిలి పాత్రలో నటించి తన పాత్రకు ప్రాణం పోసిందనే చెప్పాలి. దీంతో శ్రీదేవి నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయితుండటంతో చాలా మంది ఎవరు ఈ బ్యూటీ అంటూ నెట్టింట తెగ సెర్చ్ చేస్తున్నారు. అయితే కోర్టు మూవీలో జాబిల్లి పాత్రలో మెరిసిన చిన్నది ఏపీలోని కాకినాడకు చెందిన తెలుగు అమ్మాయినే ఈ ముద్దుగుమ్మనంట. దీంతో ఈ బ్యూటీ గురించి నెట్టింట్లో తెగ సెర్చ్ చేయగా జాబిలి పాత ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో బ్యూటీ అందానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ అయిపోతున్నారు. ఈ మూవీతోనే ఈ చిన్నది కుర్రకారు క్రష్ అయ్యిపోయింది. శ్రీదేవి పాత ఫొటోస్ చూసిన నెటిజన్స్ తన అందానికి మంత్ర ముగ్ధులు అవుతున్నారు. ఈ అమ్మడు తప్పకుండా స్టార్ హీరోయిన్ అవ్వడం కావడం పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం కోర్టు మూవీలో జాబిలిగా కుర్రకారు మనసు దోచేసిన ఈ ముద్దుగుమ్మ ఫొటోలపై మీరు కూడా ఓ లుక్ వేయండి.



# ఎంఎస్ ధోనితో యానిమల్ సినిమా తీసిన సందీప్‌రెడ్డి.?

ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లా కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పిల్లలను కాలువలో తోసేసి తండ్రి అదృశ్యం

- కూతురు మృతి..ప్రాణాలతో బయటపడ్డ కుమారుడు
- తప్పించుకున్న ఫైనాన్స్ రాజు కోసం గాలింపు



**కోనసీమ, మార్చి18( వెలుతురు):**

ఇద్దరు పిల్లలను కాలువలోకి తోసేసి తండ్రి అదృశ్యమైన ఘటనతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి పిల్లి రాజు గ్రామంలో రెండు కోట్ల రూపాయలు మేరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక అదృశ్యం అయ్యాడు. పిల్లలు సందీప్, కారుణ్యలను రామచంద్రపురం మండలం తొగరువారి సావరం కాలువలో తోసివేసి.. ఆపై అదృశ్యమయ్యాడు. బాలుడు ఎలాగోలా ఒడ్డుకు చేరినా.. ఏడేళ్ల కారుణ్య ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని చూసి తల్లి విజయ శోకంలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలుంటే పరిష్కార మార్గాలు ఉంటాయని.. ఇలా చిన్నారులను తండ్రే ప్రాణాలు తీయాలనుకోవడం పట్ల వెంటూరు గ్రామంలో ఆవేదన వ్యక్తమవుతోంది. చెల్లెలు, తనను స్కూలు నుండి తీసుకుని వెళ్లి చనిపోదామని తండ్రి రాజు చెప్పాడని అంటున్నాడు ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన కుమారుడు సందీప్. మొదట తనను, తర్వాత చెల్లిని కాలువలోకి తోసివేశాడని చెబుతున్నాడు. తాను కాలువలో ఊస పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డానని, చెల్లి కాలువలో మునిగిపోయి చనిపోయిందని చెప్పాడు. ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్లో విషయం చెప్పినట్లు సందీప్ తెలిపాడు. గ్రామస్తుల నుండి రెండు కోట్ల రూపాయలకు అప్పులు చేసి.. తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో పిల్లి రాజు అదృశ్యం అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. కుమార్తెను చంపివేయటం దారుణమని ఆవేదన చెందుతున్నారు. కూలినాలీ చేసుకుంటూ కష్టపడిన సొమ్ములు దాచుకుంటే.. ఫైనాన్స్ వ్యాపారి రాజు ఈ విధంగా చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో అదృశ్యమైన ఫైనాన్స్ వ్యాపారి పిల్లి రాజు ఏమైపోయాడనేది మిస్టరీగా మారింది. గ్రామస్తులు నుండి అప్పులు తీసుకున్న రెండు కోట్ల రూపాయలు రాజు ఏం చేశాడు, రాజు ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడనే ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ద్రాక్షారామం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన పిల్లి రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మహిళను చంపి ముక్కలుగా కోసి...



**అనకాపల్లి, మార్చి18( వెలుతురు):**

ఓ మహిళను చంపి ఆమె శరీర భాగాలను బెడ్‌షీట్‌లో మూటకట్టి కల్వర్టు కిందపడేశారు. ఈ సంఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బయ్యవరం గ్రామ శివారులో కల్వర్టు కింద ఓ బెడ్‌షీట్‌లో మాంసపు ముద్దులు, రక్తపు మరకలు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బెడ్‌షీట్‌ను పరిశీలించగా ఓ మహిళ చేయి, కాళ్లు ఉన్నట్టు- గుర్తించారు. మృతురాలి వయసు 40 ఏళ్లు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివిధ పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసు వివరాలతో పాటు- స్థానిక సిసి కెమెరాలను పరిశీలిస్తున్నామని సిఐ స్వామి నాయుడు పేర్కొన్నారు.

## ఉపాధిహామీని నీరుగార్చే యత్నం

- రాజ్యసభలో సోనియా ఆవేదన



**న్యూఢిల్లీ, మార్చి18( వెలుతురు):**

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచడం చాలా ఆందోళనకరం అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని సోనియా కోరారు.

## బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : డీసీపీ విజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**

తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్ల్యూయెన్సర్లపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. "బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మ్మొత్తం 11 మంది ఇన్‌ఫ్ల్యూయెన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ముందుగా ఆధారాలను



సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెం చాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ డిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు డిల్లీలో 30కి పైగా ఇళ్లల్లో చోరికి పాల్పడ్డాడు. హైదారాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు అని తెలియకుండా దొంగతనానికి వెళ్లాడు. పెద్ద ఇల్లు కాబట్టి ఎక్కువ నగదు దొరుకుతుందని భావించి చోరికి యత్నించాడని" చెప్పారు.

## టీ కాంగ్రెస్ లో మీనాక్షి మార్క్...

- ఒక్కటిగా ప్రతిపక్షాలకు చుక్కలు

**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**

తెలంగాణ కాంగ్రెస్ అంటేనే తలోదారి అనే చర్చ ఉంటుంది. కానీ హస్తం పార్టీలో సడెన్ ఛేంజెస్ కనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరించిన మంత్రులు..రూట్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గంలో విభేదాలున్నాయని, సీఎం రేవంత్ రెడ్డికి కొందరు మంత్రులకు పడటం లేదన్న చర్చ ఉండేది. క్యాబినెట్‌లో కొంతమంది మంత్రులు తనకు సహకరించడం లేదని పార్టీ అంతర్గత సమావేశాల్లో స్వయంగా రేవంత్ రెడ్డి వాపోయిన సందర్భాలున్నాయి.ఇలా మంత్రివర్గంలో గ్యాప్..అసెంబ్లీలోనూ కొట్టొచ్చినట్లు కనిపించేంది. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో దాడికి దిగినా..మంత్రులు పెద్దగా పట్టనట్లు ఉంటూ వచ్చారు. తమ తమ శాఖలకు సంబంధించిన అంశం వస్తే తప్ప మిగతా సందర్భాల్లో పెద్దగా రెస్పాండ్ అయ్యే వారు కాదు. ప్రతీ దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పుకోవాల్సి వచ్చేది.ఇప్పుడు బడ్జెట్ సమావేశాలను గమనిస్తే పరిస్థితిలో మార్పు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్‌లో చాలా ఛేంజెస్ వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యల విషయంలో ఇది స్పష్టంగా కనిపించింది. సభలో ఉన్న మంత్రులు, ఇతర సభ్యులంతా ఏకతాటిపైకి వచ్చి స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకున్నారు.ఆ తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శలకు అధికార పక్షం నుంచి దీటుగానే సమాధానం వచ్చింది. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలేవీ చేయడం లేదన్న బీఆర్ఎస్ విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుధీర్ఘంగా సమాధానం ఇచ్చి బీఆర్ఎస్‌ను సైలెంట్ చేసే ప్రయత్నం చేశారు.ఇక మరో మంత్రి ఉత్తమ్





కుమార్ రెడ్డి కూడా బీఆర్ఎస్ విమర్శలకు దీటుగా సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు. ఇక కృష్ణా జలాల వివాదంపై ప్రతిపక్షాల విమర్శలపై కూడా సీరియస్ గానే రియాక్ట్ అయ్యారు ఉత్తమ్. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే కేసీఆర్, హరీష్ రావులే కారణమని ఆరోపించారు. పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టం లేదని చెప్పుకొచ్చారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. రెండు మూడు రోజులుగా అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పక్షం పైచేయి సాధించే పనిలో పడింది. అసెంబ్లీలో అధికార పార్టీ టీమ్ వర్క్ మొదలైందన్న మాటలు వినిపిస్తున్నాయి. పార్టీలో ఇది మంచి పరిణామమని చర్చించుకుంటున్నారు నేతలు. అయితే ఇందుకు ఢిల్లీ పెద్దల డైరెక్షనే కారణని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్ అవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సీఎంకు, మంత్రులకు మనస్పర్థలు, విభేదాలుంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలని, కానీ ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చేలా ప్రవర్తించొద్దని గట్టిగానే చెప్పినట్లు సమాచారం.అసెంబ్లీలో పక్కా కోఆర్డినేషన్‌తో కలిసికట్టుగా ప్రతిపక్షాలను ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేసినట్లు చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో అధికార కాంగ్రెస్ పక్షంలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందట. హైకమాండ్ ఉపదేశం బాగానే పనిచేస్తోందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## రేవంత్ ఆగ్రహం వెనుక... ఏంటీ

**హైదరాబాద్, మార్చి18( వెలుతురు):**

మీ జర్నలిస్టు సంఘాలను నేను అడుగుతా ఉన్న. ఎవరు జర్నలిస్టో మీరే చెప్పండి. జాబితాలు తయారు చేయండి. ప్రభుత్వానికి అందించండి. మీ జాబితాలో లేని వ్యక్తులు ఎవరైనా జర్నలిస్టులమని చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం. బట్టలిప్పి నడిబజార్లో నిలబెడతాం" ఇవీ శనివారం నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.అధికారాన్ని కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను మరింతగా బలోపేతం చేసింది. మెజారిటీ యూట్యూబ్ ఛానల్స్ ను భారత రాష్ట్ర సమితి హైర్ చేసుకుంది. పలు వెబ్ సైట్ లను కూడా నిర్వహిస్తోంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. అయితే ఇవి ఒక పరిధి వరకు ఉంటే బాగానే ఉండేది. కానీ జర్నలిజ ముసుగులో.. ఒక పార్టీకి డబ్బా కొట్టుకుంటూ.. చేస్తున్న వ్యవహారం ఏవగింపుగా మారింది. ఫలితంగా సోషల్ మీడియాను నియంత్రించాలనే డిమాండ్ తెరపైకి వస్తోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ వరంగల్ సభలో వేగంగా మీడియాను తొక్కేస్తా అని మాటలు మాట్లాడారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అసలు జర్నలిస్టులు ఎవరో చెప్పాలని జర్నలిస్టు సంఘాలను అడుగుతున్నారు. దీనిని బట్టి పాత్రికేయం ముసుగులో ఎంతటి విద్వేషం ప్రసారం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే అధికారంలో ఉన్న



వాళ్లకు ఈ నొప్పి తీవ్రత తెలియడంతో వారు స్వరం పెంచుతున్నారు. గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యక్తులు మాత్రమే మారారు..మీడియాకు లక్ష్మణ రేఖ కచ్చితంగా ఉండాలి. ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో జరిగిన వివాదంలో పాత్రికేయులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి గేట్లు తీయడమే ఆలస్యం.. వెంటనే లోపలికి వెళ్లిపోయారు. దీంతో మోహన్ బాబు విచక్షణ కోల్పోయి ఓ విలేకరిని కొట్టాడు. ఈ విషయంలో మోహన్ బాబును సమర్థించడం లేదు.. అలాగని విలేకరిని వెనకేసుకు రావడం లేదు. ఆ విలేఖరి వార్త ముసుగులో ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టాలని చూడడం అత్యంత దారుణం. ఎందుకంటే ఎవరికైనా సరే ఒక వ్యక్తిగత జీవితం అంటూ ఉంటుంది. అందులోకి ప్రవేశిస్తామంటే బయట వ్యక్తులకు ఇలాంటి సన్మానమే జరుగుతుంది. అది మోహన్ బాబు కావచ్చు.. కెసిఆర్ కావచ్చు.. రేవంత్ రెడ్డి కావచ్చు.. సోషల్ మీడియా ఉన్మాదం వల్ల పడుతున్న బాధ వారికి మాత్రమే తెలుసు. అయితే ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా.. అధికార పక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా వారు వ్యవహరించడమే విధి వైచిత్రి. ఇప్పుడిక సోషల్ మీడియాను నియంత్రించే అధికారం ప్రభుత్వాలకు లేదు. ఒకవేళ ఉన్నా నియంత్రణ అనేది సాధ్యం కాదు. ఎందుకంటే భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం ఒకరకంగా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. అలాంటప్పుడు కోరలు చాచిన సోషల్ మీడియాలో మార్పులు తీసుకురావడం పైనే ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. ఇక జర్నలిస్ట్ ను ప్రభుత్వం గుర్తించే విషయంలోనూ అనేక నిబంధనలు ఈసారి తెరపైకి రావచ్చు. ఎందుకంటే శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అంత పదునుగా ఉన్నాయి మరి. దీనిపై విధి విధానాలు చర్చించడానికి త్వరలోనే ముఖ్యమంత్రి జర్నలిస్టు సంఘాల పెద్దలతో భేటీ అయ్యే అవకాశం కొట్టి పారెయ్యలేనిది.

## వేములవాడలో వింత ఆచారం

**కరీంనగర్, మార్చి18( వెలుతురు):**

వేములవాడలో ప్రతియేటా మహాశివరాత్రి తర్వాత శివ కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 16 ప్రారంభమైన శివ కళ్యాణ మహోత్సవాలు 20 వరకు కొనసాగుతాయి. సోమవారం రాజన్న సన్నిధిలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండువలా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి శివపార్వతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.రాష్ట్రంలోని మిగతా శైవ క్షేత్రాల్లో కారణాగమము అనుసరించి మహాశివరాత్రి పర్వదినం రోజునే శివకళ్యాణోత్సవాలు నిర్వహిస్తారు. వేములవాడలో మాత్రం స్మార్థ వైదిక పద్ధతిని అనుసరించి మహాశివరాత్రి జాతర అనంతరం కామదహనం మరుసటి రోజున పార్వతీ రాజరాజేశ్వరుల వివాహం జరుపుతారు. ఈ శివ కళ్యాణానికి శివపార్వతులుగా పిలువబడే జోగినీలు, హిజ్రాలు, దారణ చేసుకున్న శివ పార్వతులు పెద్ద సంఖ్యలో వేములవాడ కు చేరుకుని శివుడితో పరిణయం ఆడుతారు.శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా శివపార్వతులు శివుడిని పెళ్ళి చేసుకుంటారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన శివపార్వతులు కళ్యాణ వేదిక ముందు స్త్రీపురుష వయోభేదం లేకుండా త్రిశూలమే భర్తగా భావిస్తు రుద్రాక్ష మాలనే తాళిబొట్టుగా పరిగణిస్తు త్రిశూలానికి బాసికం కట్టి రుద్రాక్ష ను మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు వేసుకుంటు శివుడితో పెళ్ళి అయినట్లు భావిస్తారు.ఇంట్లో, ఒంట్లో బాగలేనివారు ముందుగా జంగమయ్య వద్ద దారణ చేసుకుని శివపార్వతులుగా మారి శివ కళ్యాణ తంతును నిర్వహిస్తారు. ఏళ్ళ తరబడి వేములవాడలో ఈ ఆచారం కొనసాగుతుంది. శివకళ్యాణోత్సవానికి రాని శివపార్వతులు శ్రీరామ నవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణానికి హాజరవుతారు. ఆ రోజున రాజన్న సన్నిధిలో ఓ వైపు సీతారాముల కళ్యాణం జరుగుతుంటే అదే శుభముహూర్తాన శివపార్వతులు శివుడితో వివాహం అయినట్లు బావిస్తారు. త్రిశూలానికి బాసికం కట్టి రుద్రాక్షను మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు, తలంబ్రాలు వేసుకుని శివుడితో వివాహం



అయినట్లు పరిగణిస్తారు.ఆరోజు వేలాదిమంది శివపార్వతులు రావడం సీతారాముల కళ్యాణానికి కొంత ఇబ్బందిగా మారడంతో ఆలయ అధికారులు పూజారులు శివపార్వతుల కళ్యాణాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి తర్వాత శ్రీరామనవమికి ముందు శివ కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే శివపార్వతులు ఈ శివ కళ్యాణానికి కొంతమంది, శ్రీరామ నవమికి మరి కొంత మంది వచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొనడం అనాదిగా కొనసాగుతుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com